

# పరిచయం


| | | |
|---|---|---|
| పేరు | : | ఎమ్.ఎన్.ఎస్ కుమార్ |
| పూర్తి పేరు | : | మోగులూరు నాగశేషకుమార్ |
| తల్లిదండ్రులు | : | డా. ఎమ్.దుర్గాప్రసాద్, ధర్మవతీదేవి |
| జననం | : | ఆదిలాబాద్ జిల్లా,<br>రెబ్బెన గ్రామం (మండలం) |
| చదువు | : | పి.జి.డిప్లమా జర్నలిజం, ఎం.ఎ. హిందీ,<br>బీ.ఇడి. హిందీ, లా డిస్కంటినివ్.. |

నిఖార్సైన తెలంగాణవాది. తెలంగాణ భాషన్నా, సంస్కృతి అన్నా, తెలంగాణ ప్రాంతంలోని ప్రజల జీవన విధానం అన్నా ఇష్టం.

ఫోటోగ్రాఫర్‌గా జీవితం ప్రారంభంలో ఆంధ్రప్రజలో విలేఖరిగా మొదలై ఆదిలాబాద్ జిల్లా రిపోర్టర్‌గా, హైదరాబాద్‌లో పొద్దు సాయంకాలం పత్రిక కృష్ణా పత్రిక, బొబ్బిలి పులిలో పనిచేసి 13 సం॥లు హిందీ మిలాపేలో దీర్ఘకాలం పనిచేసిన అనుభవం.. ఆ తరువాత హెచ్‌వై టీవీలో బ్యూరో చీఫ్‌గా, ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధిగా హిందీ మిలాప్‌లో సచివాలయ్‌కే గలియారేసే, జాన్ సహచాన్ ఆంధ్రప్రభలో నాగస్వరంల పేర్లలో కాలమిస్టుగా చిర పరిచయం.

# చాయ్-పానీ

## తెలంగాణ భాష - యాస



ఎం.ఎస్.ఎస్.కుమార్

చాయ్-పానీ
*(జనపక్షం మాసపత్రికలో ప్రచురితమైన వ్యాస సంకలనం)*

రచయిత : **ఎం.ఎస్. కుమార్**
ముద్రితం : సెప్టెంబర్, **2010**

డిజైన్ :
**బాలాజీ కృపా క్రియేషన్స్,**
అశోక్ నగర్, హైదరాబాద్ -500 020,
ఫోన్ : 040-65340439, 9849014443

**ప్రతులకు :**
శ్రీ దుర్గా పబ్లికేషన్స్
102, రవి రెసిడెన్సీ, రోడ్ నెంబర్ 4,
శారదా నగర్, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్ -60.
మరియు
అన్ని ప్రముఖ బుక్ షాపుల్లో

ధర : **రూ. 40/-**

ముద్రితం : 2010

ప్రెస్ :
సూర్యఆఫ్‌సెట్ ప్రింటర్స్,
చిక్కడపల్లి, హైదరాబాద్ - 20.



## అంకితం

తెలంగాణా బిడ్డగా,
తెలంగాణా పోరులో ప్రాణాలర్పించిన
వీరులకు నా అక్షరాంజలి.

## విషయ సూచిక...


| | |
|---|---|
| 1. ముందు (చిన్న)మాట | 3 |
| 2. పొరపాటు లేదోయ్... దోయ్... దోయ్ | 7 |
| 3. పరేషాన్... పరేషాన్.... | 9 |
| 4. పండుగలొస్తున్నాయి మరి... ! | 12 |
| 5. రాజకీయం... మాయ? | 15 |
| 6. తప్పెవరిది ? | 17 |
| 7. ఆట... ఆట... తప్పదు ఈ బతుకాట | 20 |
| 8. ఒక్క మగాడు | 24 |
| 9. తెలంగాణ 'సాక్షి'గా ఇది నిజం | 26 |
| 10. ఫ్రీ తాళిబొట్టు... ఫ్రీ పెళ్ళి... ఫ్రీ శోభనం....??? | 28 |




# ముందు (చిన్న) మాట

నాకు చిన్నప్పటి నుంచి తెలంగాణ ప్రాంతమన్నా, తెలంగాణా సంస్కృతి అన్నా, తెలంగాణా యాస అన్న చాలా ప్రాణం. తెలంగాణా యాసలో వ్రాసే రచనలేకాదా, రాష్ట్రానికి చెంది వివిధ మాండళికాల్లో వ్రాసే రచనలు చదువటంలో నేను చాలా ఇష్టపడేవాడిని. ముఖ్యంగా తెలంగాణా యాసులు వ్రాసే రచయితలు కాలవమల్ల, తెలిదేవర భానుమూర్తిల రచనలు చాలా చదివేవాడిని. పాత్రీకేయుడా, కాలమిస్తురా నేను నా జీవనం కొనసాగిస్తూనే ఏదో కొత్తదనం కోసం పరితపిస్తుంటుంటే నా మిత్రుడు జంగారెడ్డి ఉత్సాహంతో, ఆయన కోరిక మేరకు తెలంగాణా యాసలో ఓ కాలమ్ రాయమని కోరడంతో, చాయ్-పానీ అని ఆ ఆలోచనకు ఓ రూపమిచ్చాము... జనపక్షం మాసపత్రికలు ముద్రతమైన చాయ్-పానీ అంటూ కొన్ని ముఖ్యమైన వాటిని సరికూర్చి పుస్తకంగా మలచడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు.

**- ఎమ్.ఎన్.ఎస్. కుమార్**
(నాగశేష కుమార్)

# పొరపాటు లేదోయ్... దోయ్... దోయ్

'కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్,

ఓడిపోలేదోయ్... ఎన్నికలలోకి దూకీ ... దూకి ఎదురీదక, ఆ... ఉపఎన్నికలలో ... దూకి ఎదురీదక, ఓటమే గెలుపనుకోవొయ్, ఓటమే గెలుపు అనుకోవోయ్, ....' పాడుతూ పోతున్న యాద్గిరి నా కంట బడటంతో, 'యాద్గిరీ... యాద్గిరీ..' అని పిలిచాను. దాంతో యాద్గిరి వెనక్కి తిరిగి చూసాడు. నేను చేయి ఊపడంతో నా వైపు అడుగులు వేసాడు.

నేనూ ఆ వైపు నడక సాగించాను.

'ఏం అన్నా సాల్దినాలయె, కన్పించలే. యాడికి పోయినవ్' అన్నాడు యాద్గిరి,

'నీకు తెల్వందేమున్నది యాద్గిరీ, ఉప ఎన్నికల హడావుడి మొన్నే కదా ముగిసింది. ఓ రెండు రోజులు రెస్టు తీసుకుని ఇవ్వాలే బయటికి వచ్చాను' అన్నాను.

'అన్నా చాయ్ దాగుదామా చాల్దినాలాయే' అన్నాడు యాద్గిరి, దాంతో

నేను కూడ 'సరే తాగుదాం పా' అన్నాను. నేనూ ఉప ఎన్నికల ఫలితాలపై యాద్గిరితో మాట్లాదవచ్చని. చాయ్ బండి వైపు నడుచుకుంటూ మాటలు సాగించాదు యాద్గిరి. 'అన్నా, ఏం అనుకోనంటే ఒక మాట అద్గుత సెప్తవా' అన్నాడు, యాద్గిరి,

'అడుగు కానీ, ఎందో పాట పాడుతున్నావ్, ఏమన్న కొత్త పేరెడీ రాసావా?' అని అడిగాను. 'ఏ, లేదన్నా, గిప్పుడే పాడుతున్న, ఉంక పూర్తిగ కాలేదన్న' అన్నాడు యాద్గిరి,

మళ్లీ నేనే ఇంట్రస్టు చూపిస్తూ 'ఏం పేరెడీ ఒక సారి పాడు' అన్నాను. 'ముసి ముసి నవ్వులు నవ్వులు నవ్వుకుంటూ 'మల్ల నువ్ ఏం అనద్దు' అన్నాడు యాద్గిరి,'నేనేం అంటాను యాద్గిరీ, నాకూ నీ అభిప్రాయాలు పనికివస్తాయి కదా, వార్తలు రాసేటప్పుడు జనం ఏం అనుకుంటున్నారో తెలుసుకోవాలి కదా' అన్నాను.

దాంతో యాద్గిరి మొఖం వెలిగి పోయింది. 'అయితే సెప్తా అన్నా' అన్నాడు. చాయ్ బండి దగ్గరకు రావడంతో 'ఛోటూ దో చాయ్ లారే' అన్నాడు. తరువాత చాయ్ తాగుతూ, తిరిగి యాద్గిరే, 'గదే అన్న ఉప ఎన్నికల్ల మొత్తం సీట్లు గెల్వలేదని కేసీఆర్ పార్టీ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా ఇచ్చిండు కదా, దాని మీద రాసిన అన్నా' అన్నాడు. 'గదే అన్నా, దేవదాసు సిన్మల పుల్లుగ తాగినంక ఒక పాట లేదా అన్న' అని నా వైపు చూసాడు యాద్గిరి.

'యాద్గిరీ నవ్వు మరీనూ, దేవదాసు సిన్మాలో ఎప్పుడూ తాగే ఉంటాడు కదా, దేవదాసులో అన్నీ సూపర్ హిట్ పాటలే కదా' అన్నాను. 'గదే కద అన్నా! గా దేవదాసు తాగుడు పిసతో ఏం చెత్తండో ఆనికే ఎర్కలేదు, ఎవడైన ఆడిదానికోసం జిందగీ ఖరాబ్ చేసుకుంటరా అన్నా? దాన్ని ట్రై చేయాలి కాని' అన్నాడు యాద్గిరి, 'యాద్గిరీ,. అక్కడ ఆడదాన్కోసమని కాదా ఆ సిన్మాలో తన నిజమైన ప్రేమ కోసం దేవదాసు ఎలా మరిపోయాడన్నదే ముఖ్యవిషయం' అన్నాను.

మళ్లీ నే నే అన్నాను ' మన చర్చ ఎటో వెల్లింది, నేనేమో ఏం పేరెడీ రాసావని అడిగితే ఏమేమో తున్నావ్' అన్నాను. 'గదే అన్నా, ఉప ఎన్నికల్ల రిజల్టు మంచిగ రాలేదని పరేషాన్‌ల ఉన్న కేసీఆర్ ర రాసిన అన్నా... కుడిఎడమైతే పొరపాటులేదోయ్, ఓడిపోలేదోయ్' అని పాడుతున్నాడు యాద్గిరి, ని అభిప్రాయం అర్థం అయ్యి, ఇక పాటను ఆపాలని సరే 'నీ అభిప్రాయం చెప్పు' యాద్గిరీ అన్నాను. న్నా, ఏం సెప్పాలన్నా కేసీఆర్ సాన తెలివైనోడు అన్న, కాని గదేందో సామెత ఉంది సూడన్న వంద లను తిన్న రాబందు ఒక్క గాలి వానకు సచ్చినట్లు, ఒక్క ఎన్నికల్ల తక్కువ సీట్లచ్చినయ్ అని గట్ల నర్వస్ ుతడా అన్న, గట్లనుకుంటే మనకు స్వాతంత్రం ఎట్లస్తుండే' అన్నాడు. 'అంటే రాజీనామా చేయడం ంటావా?' అన్నాను. 'తప్పు అని కాదన్నా, తన్ను తాను తప్పించుకోవడానికి రాజీనామా డ్రామా న్నన్నా, దాని కన్న కేసీఆర్ రాజీనామా చేసిండని తెలవడంతో కార్యకర్తల్ల మోరెల్ దెబ్బతినలేదా? కాదు, కనీసం రిజల్టు ఖరాబచ్చిందని మీడియా ముందచ్చి, నైతిక భాధ్యత తీసుకుని రాజీనామా ూలనుకుంటున్న, పార్టీ కార్యవర్గంల ఏం చేయాలో నిర్ణయిస్తాం అని చెప్తే అయిపోతుండె కదన్న' న్నాడు యాద్గిరీ. 'అంటే కేసీఆర్ కి తెలివి లేక రాజీనామా ఇచ్చాడా?' అన్నాను. 'గది కాదన్నా నేను ందే సెప్పిన, కేసీఆర్, సాన తెలివిమంతుడు. గందుకే ఒక్కోసారి అతి తెలివి పనికిరాదు' అన్నాడు.

నేనేమీ అనక పోవడంతో తిరిగి యాద్గిరే అన్నాడు 'అన్నా తెలంగాణ కావాలంటే ఆందోళనలు ుండాలె అన్నా? నువ్వే చెప్పన్నా, కొత్తల నేను గూడ కేసీఆర్ మాటలకు, ఇగ తెలంగాణ అచ్చేసింది ుకున్న, కాని. ఏడన్నా, గిప్పటికీ ఊర్లల్ల తెరాస కమిటీల్లేవు. గాయన సుట్టూ పదవులు గావాలన్నోల్లు ాగుతున్నలు. అసలు కేసీఆర్ తెలంగాణ భవన్‌ల కార్యకర్తలను కలుస్తున్నాడా, గంతెందుకన్నా ఒక్క ామ్మం జిల్లా ఉదాహరణ చెప్తా, అన్న గాడ జిల్లా పెసిడెంట్ ఎవరో తెలుసా ఆంధ్ర నుంచి వలస వచ్చినతనన్నా. ి గాయన గురించి ప్రజలేమనుకుంటున్నరో తెలుసుకున్నడా అన్న? అంతెందుకు ఆ జిల్లాల తెరాస ార్యకర్తల అభిప్రాయం తెలుసుకున్నడా? ఎప్పుడూ కోటరీ మాటలు నమ్ముకుంటే గట్లనే ఉంటది. గి కోటరీ టలినే సెంద్రబాబు పోయిండు. గిప్పుడు వైఎస్సార్ కూడ గదే చేస్తండు. కేసీఆర్ ఇస్పీచ్ లిచ్చుడు ఆపి, యుద్ధానికి పోయేముందు సైనికునికి ఎన్ని విద్యలు నేర్పుతారో గట్ల తెలంగాణా భావజాలన్ని ప్రచారం ూలి. అందరిని కలుపుకుపోవాలి. తెలంగాణా సాధనలలో చేపట్టాల్సిన విధి విధానాలపై ఇతర పార్టీలతో ించాలి. కనీసం చర్చించినట్లు ప్రజల్లోకి ఒక సందేశం పంపియ్యాలి కదా. ఒంటెద్దుపోకడలకు పోతే ఆర్ ఒక తెరాసకు అధ్యక్షుడిగ మిగిలిపోతడు, కాని తెలంగాణ ఉద్యమానికి నాయకుడిగ మిగలడు. ఇప్పటికైనా తెలుసుకోవాలన్నా, అన్నాడు' యాద్గిరి. 'అంటే కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి ఏం ులేదా' అన్నాను. 'గదే అన్నా, చేసిండు, గాయన వల్లనే ఇయ్యాల అన్ని పార్టీలల్ల కొద్దో గొప్పో ంగాణోల్లకు ఇజ్జత్ ఇస్తన్న.

ఉప ఎన్నికల్ల అన్ని పార్టీలు తెలంగాణకు సై అన్నై, కాని గిసొంటి టైం ల తప్పులు దిద్దుకొని పార్టీని దోళనను ఇంక జోరుగ చేయాల. కాని, ఆదోళ్లలెక్క ఇంట్ల కూసుంటరా ? అన్నా' అన్నాడు యాద్గిరి. ే. మళ్ళీ కలుద్దాం. వీలుంటే కేసీఆర్‌తో కలిసి ఓ సారి చర్చించిరా రాదు' అన్నాను. 'గదే అన్నా మజాక్ న్నవ్, గాయన ఘన మాటలింటడా అన్న. గాయనకు కోటరీ మాటలు బాగుంటయి. లేదంటే కోటరిల న్నోళ్లు మనల్ని గాయనదాక పోనియ్యరన్న. నీకు అన్నీ తెలిసి కూడ మజాక్ సేత్తవ్' అన్నాడు యాద్గిరి.

'అయినా ట్రై చేయి తప్పులేదు కదా, అని నవ్వుకుంటూ వెళ్లి పోయాను' నేను.



# పరేషాన్... పరేషాన్....

"దేవుడు చేసిన మనుషుల్లారా.... మనుషులు చేసిన నేతల్లారా, వినండి నాయకుల గోల... కనండి నేతల లీల.... మన్మోహన సింగా, మన్మోహన సింగా,

సోనియమ్మ... సోనియమ్మ... సోనియమ్మా.... ఓటు దొంగ, అ... ఆ .. ఓటు దొంగ, మా పాత కాపే, మా కాంగ్రెసే,

తొలి నుండి కాంగ్రెసే, మా కాంగ్రెసే, కోరిన కోర్కెలు తీరాలంటే, మళ్ళీ టికట్ కావాలంటే, సోనియానే ధ్యానించాలి, వై.ఎస్.నే పొగడాలి, సోనియమ్మ, సోనియమ్మ, సోనియమ్మా....

వినండి నాయకుల గోల, కనండి నాయకుల లీల...." అని పాడుకుంటూ వెళ్తున్న యాద్గిరి కనబడటంతో "యాద్గిరీ.. యాద్గిరీ" అని పిలిచా... నా పిలుపు విని వెనక్కు తిరిగి చూసాడు యాద్గిరి. అంతలో నేనే చేయిపై కెత్తి ఊపుతూ, "యాద్గిరీ... యాద్గిరీ... ఇటు ... ఇక్కడున్నా" అన్నాను కొద్దిగా అరుస్తున్నట్లు. చుట్టుప్రక్కల ట్రాఫిక్‌తో అంతా రణగొన ధ్వనిగా ఉంది. అయినా నా పిలుపుతో యాద్గిరి నా వైపు అడుగులు వేసాడు. "ఇలేకరన్నా, నమస్తే, బాగున్నావే..." అన్నాడు పలకరింపుగా యాద్గిరి. "బాగానే ఉన్నాను, కాని నువ్వేమిటి చిక్కినట్టున్నావు. బెంగ పెట్టుకున్నావా?" అన్నాను. "రంది నాకేముంటదన్నా, రంది పడ్తే సోనియాగాంధీ రంది పడాల, మన్మోహన్ సింగ్ రంది పడాల, రాజశేఖర రెడ్డి రంది పడాల, ఇంకా చెప్పాలంటే చంద్రబాబు రంది పడాల. లేదంటే కేసీఆర్ రంది పండాలె" అన్నాడు.

"ఎందుకు? వారికొచ్చిన ఇబ్బంది ఏమీ లేదే ?" అన్నాను. మళ్ళీ నేనే "ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్. లక్షణంగా పరిపాలన చేసి ప్రజల మనిషిగా గుర్తింపబడుతున్నాడు. సోనియా గాంధీ పార్టీ అధ్యక్షురాలుగా ఇటీవలే 10 ఏండ్లు పూర్తిచేసుకుంది. ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ విశ్వాస తీర్మాణంలో విజయం సాధించి మైనారిటీ ప్రభుత్వాన్ని మెజారిటీ ప్రభుత్వంగా నిరూపించుకున్నాడు. చంద్రబాబు కూడా కేంద్రంలో తిరిగి చక్రం తిప్పుతున్నాడు మీకోసం పేరుతో ప్రజలతో మమేకమై కార్యకర్తల్లో కొత్త విశ్వాసం పెంచుతున్నాడు" అన్నాను. "అన్నా, నాతో ఎందుకు చెప్పిస్తున్నవ్ అన్నా, సూసే దానికి మంచిగ కన్పిస్తున్నరన్న. కాని గాళ్లు సాన పరేశాన్‌ల ఉన్నరన్న" అన్నాడు. "సరే కాని చాల్దినాలాయో కన్పించక. చాయి దాగుదాం నడు, అన్నా! అన్నాడు" యాద్గిరి.

"సరే పద" అంటూ చాయి బండి వైపు నడుస్తూ మాటలు మొదలు పెట్టాను.

"ఇంకా ఏం సంగతులు యాద్గిరీ?" అన్నాను నేనే, ఏదో ఒకటి మాట్లాడాలని.

"ఏమున్నయన్నా, నువ్వే చెప్పాలి. రాజకీయాలు ఇలేకరులకే ఎక్కువ తెలుస్తాయి" అన్నాడు. ఇంతలో చాయి బండి దగ్గరికి రావడంతో, ఆగి యాద్గిరి "దో చాయి లారే... ఛోటే" అనడంతో బండి వాడు రెండు చాయిలు ఇచ్చాడు. చాయి తాగుతూ తిరిగి మాటలు మొదలు పెట్టాను. "యాద్గిరి, మన నాయకులు చాలా బాధ పడుతున్నారని అన్నావు. ఏం బాధలు చెప్పు" అన్నాను. అతని అభిప్రాయం తెలుసుకుందామని. "ఏం లేదన్నా, మన సీ.ఎం.వైఎస్సారేమో అచ్చే ఎలచ్చన్ల ఎట్ల గెలువాలని సాన పరేశాన్ గున్నడు. గా సిన్మ హీరో చిరంజీవి పార్టీ పెడతండంట కద. గాయన గాలి ఎట్లుంటదో ?

మళ్లీ నే నే అన్నాను ' మన చర్చ ఎటో వెళ్లింది, నేనేమో ఏం పేరెడీ రాసావని అడిగితే ఏమేమో
తుతున్నావ్' అన్నాను. 'గదే అన్నా, ఉప ఎన్నికల్ల రిజల్టు మంచిగ రాలేదని పరేషాన్‌ల ఉన్న కేసీఆర్
ర రాసిన అన్నా... కుడిఎడమైతే పొరపాటులేదోయ్, ఓడిపోలేదోయ్' అని పాడుతున్నాడు యాద్గిరి,
ని అభిప్రాయం అర్ధం అయ్యి, ఇక పాటను ఆపాలని సరే 'నీ అభిప్రాయం చెప్పు' యాద్గిరీ అన్నాను.
న్నా, ఏం సెప్పాలన్నా కేసీఆర్ సాన తెలివైనోడు అన్న, కాని గదేందో సామెత ఉంది సూడన్న వంద
లను తిన్న రాబందు ఒక్క గాలి వానకు సచ్చినట్లు, ఒక్క ఎన్నికల్ల తక్కువ సీట్లచ్చినయ్ అని గట్ల నర్వస్
యితడా అన్న, గట్టనుకుంటే మనకు స్వాతంత్రం ఎట్లస్తుండే' అన్నాడు. 'అంటే రాజీనామా చేయడం
ంటావా?' అన్నాను. 'తప్పు అని కాదన్నా, తన్ను తాను తప్పించుకోవడానికి రాజీనామా డ్రామా
స్నన్నా, దాని కన్న కేసీఆర్ రాజీనామా చేసిండని తెలవడంతో కార్యకర్తల్ల మోరెల్ దెబ్బతినలేదా?
కాదు, కనీసం రిజల్టు ఖరాబచ్చిందని మీడియా ముందచ్చి, నైతిక భాధ్యత తీసుకుని రాజీనామా
ాలనుకుంటున్న, పార్టీ కార్యవర్గంల ఏం చేయాలో నిర్ణయిస్తాం అని చెప్తే అయిపోతుండె కదన్న'
న్నాడు యాద్గిరీ. 'అంటే కేసీఆర్ కి తెలివి లేక రాజీన్నామా ఇచ్చాడా?' అన్నాను. 'గది కాదన్నా నేను
ందే సెప్పిన, కేసీఆర్, సాన తెలివిమంతుడు. గందుకే ఒక్కోసారి అతి తెలివి పనికిరాదు' అన్నాడు.

నేనేమీ అనక పోవడంతో తిరిగి యాద్గిరే అన్నాడు 'అన్నా తెలంగాణ కావాలంటే ఆందోళనలు
ట్టుండాలె అన్నా? నువ్వే చెప్పన్నా, కొత్తల నేను గూడ కేసీఆర్ మాటలకు, ఇగ తెలంగాణ అచ్చేసింది
ుకున్న, కాని. ఏడన్నా, గిప్పటికీ ఉర్లల్ల తెరాస కమిటీల్లేవు. గాయన సుట్టూ పదవులు గావాలన్నోల్లు
ంగుతున్నలు. అసలు కేసీఆర్ తెలంగాణ భవన్‌ల కార్యకర్తలను కలుస్తున్నాడా, గంతెందుకన్నా ఒక్క
మ్మం జిల్లా ఉదాహరణ చెప్తా, అన్న గాడ జిల్లా పెసిడెంట్ ఎవరో తెలుసా ఆంధ్ర నుంచి వలస వచ్చినతనన్నా.
ి గాయన గురించి ప్రజలేమనుకుంటున్నరో తెలుసుకున్నడా అన్న? అంతెందుకు ఆ జిల్లాల తెరాస
్యకర్తల అభిప్రాయం తెలుసుకున్నడా? ఎప్పుడూ కోటరీ మాటలు నమ్మకుంటే గట్లనే ఉంటది. గి కోటరీ
టలినే సెంద్రబాబు పోయిండు. గిప్పుడు వైఎస్సార్ కూడ గదే చేస్తండు. కేసీఆర్ ఇస్పీచ్ లిచ్చుడు ఆపి,
యుద్ధానికి పోయేముందు సైనికునికి ఎన్ని విద్యలు నేర్పుతారో గట్ల తెలంగాణా భావజాలన్ని ప్రచారం
ాలి. అందరిని కలుపుకుపోవాలి. తెలంగాణా సాధనలలో చేపట్టాల్సిన విధి విధానాలపై ఇతర పార్టీలతో
ంచాలి. కనీసం చర్చించినట్లు ప్రజల్లోకి ఒక సందేశం పంపియ్యాలి కదా. ఒంటెద్దుపోకడలకు పోతే
ఆర్ ఒక తెరాసకు అధ్యక్షుడిగ మిగిలిపోతడు, కాని తెలంగాణ ఉద్యమానికి నాయకుడిగ మిగలడు.
ఇప్పటికైనా తెలుసుకోవాలన్నా, అన్నాడు' యాద్గిరి. 'అంటే కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి ఏం
ులేదా' అన్నాను. 'గదే అన్నా, చేసిండు, గాయన వల్లనే ఇయ్యాల అన్ని పార్టీలల్ల కొద్దో గొప్పో
ంగాణోల్లకు ఇజ్జత్ ఇస్తన్లు.

ఉప ఎన్నికల్ల అన్ని పార్టీలు తెలంగాణకు సై అన్నై, కాని గిసోంటి టైం ల తప్పులు దిద్దుకొని పార్టీని
దోళనను ఇంక జోరుగ చేయాల. కాని, ఆడోళ్లలెక్క ఇంట్ల కూసుంటరా ? అన్నా' అన్నాడు యాద్గిరి.
ి. మళ్ళీ కలుద్దాం. వీలుంటే కేసీఆర్‌తో కలిసి ఓ సారి చర్చించిరా రాదూ' అన్నాను. 'గదే అన్నా మజాక్
్నవ్, గాయన ఘన మాటలింటడా అన్న. గాయనకు కోటరీ మాటలు బాగుంటయి. లేదంటే కోటరిల
న్నోళ్లు మనల్ని గాయనదాక పోనియ్యరన్న. నీకు అన్నీ తెలిసి కూడ మజాక్ సేత్తవ్' అన్నాడు యాద్గిరి.

'అయినా ట్రై చేయి తప్పులేదు కదా, అని నవ్వుకుంటూ వెళ్లి పోయాను' నేను.



# పరేషాన్... పరేషాన్....

"దేవుడు చేసిన మనుషుల్లారా.... మనుషులు చేసిన నేతల్లారా, వినండి నాయకుల గోల... కనండి నేతల లీల.... మన్మోహన సింగా, మన్మోహన సింగా,

సోనియమ్మ... సోనియమ్మ... సోనియమ్మా.... ఓటు దొంగ, ఆ... ఆ .. ఓటు దొంగ, మా పాత కాపే, మా కాంగ్రెసే,

తొలి నుండి కాంగ్రెసే, మా కాంగ్రెసే, కోరిన కోర్కెలు తీరాలంటే, మళ్ళీ టికట్ కావాలంటే, సోనియానే ధ్యానించాలి, వై.ఎస్.నే పొగడాలి, సోనియమ్మ, సోనియమ్మ, సోనియమ్మా....

వినండి నాయకుల గోల, కనండి నాయకుల లీల...." అని పాడుకుంటూ వెళ్తున్న యాద్గిరి కనబడటంతో "యాద్గిరీ.. యాద్గిరీ" అని పిలిచా... నా పిలుపు విని వెనక్కు తిరిగి చూసాడు యాద్గిరి. అంతలో నేనే చేయిపై కెత్తి ఊపుతూ, "యాద్గిరీ... యాద్గిరీ... ఇటు ... ఇక్కడున్నా" అన్నాను కొద్దిగా అరుస్తున్నట్లు. చుట్టుప్రక్కల ట్రాఫిక్‌తో అంతా రణగొన ధ్వనిగా ఉంది. అయినా నా పిలుపుతో యాద్గిరి నా వైపు అడుగులు వేసాడు. "ఇలేకరన్నా, నమస్తే, బాగున్నావే..." అన్నాడు పలకరింపుగా యాద్గిరి. "బాగానే ఉన్నాను, కాని నువ్వేమిటి చిక్కినట్టున్నావు. బెంగ పెట్టుకున్నావా?" అన్నాను. "రంది నాకేముంటదన్నా, రంది పడ్తే సోనియాగాంధీ రంది పడాల, మన్మోహన్ సింగ్ రంది పడాల, రాజశేఖర రెడ్డి రంది పడాల, ఇంకా చెప్పాలంటే చంద్రబాబు రంది పడాల. లేదంటే కేసీఆర్ రంది పండాలె" అన్నాడు.

"ఎందుకు? వారికొచ్చిన ఇబ్బంది ఏమీ లేదే ?" అన్నాను. మళ్ళీ నేనే "ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్. లక్షణంగా పరిపాలన చేసి ప్రజల మనిషిగా గుర్తింపబడుతున్నాడు. సోనియా గాంధీ పార్టీ అధ్యక్షురాలుగా ఇటీవలే 10 ఏండ్లు పూర్తిచేసుకుంది. ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ విశ్వాస తీర్మాణంలో విజయం సాధించి మైనారిటి ప్రభుత్వాన్ని మెజారిటి ప్రభుత్వంగా నిరూపించుకున్నాడు. చంద్రబాబు కూడా కేంద్రంలో తిరిగి చక్రం తిప్పుతున్నాడు మీకోసం పేరుతో ప్రజలతో మమేకమై కార్యకర్తల్లో కొత్త విశ్వాసం పెంచుతున్నాడు" అన్నాను. "అన్నా, నాతో ఎందుకు చెప్పిస్తున్నవ్ అన్నా, సూసే దానికి మంచిగ కన్పిస్తున్నరన్న. కాని గాళ్లు సాన పరేశాన్‌ల ఉన్నరన్న" అన్నాడు. "సరే కాని చాల్దినాలాయో కన్పించక. చాయి దాగుదాం నడు, అన్నా! అన్నాడు" యాద్గిరి.

"సరే పద" అంటూ చాయి బండి వైపు నడుస్తూ మాటలు మొదలు పెట్టాను.

"ఇంకా ఏం సంగతులు యాద్గిరీ?" అన్నాను నేనే, ఏదో ఒకటి మాట్లాడాలని.

"ఏమున్నయన్నా, నువ్వే చెప్పాలి. రాజకీయాలు ఇలేకరులకే ఎక్కువ తెలుస్తాయి" అన్నాడు. ఇంతలో చాయి బండి దగ్గరికి రావడంతో, ఆగి యాద్గిరి "దో చాయి లారే... ఛోటే" అనడంతో బండి వాడు రెండు చాయిలు ఇచ్చాడు. చాయి తాగుతూ తిరిగి మాటలు మొదలు పెట్టాను. "యాద్గిరి, మన నాయకులు చాలా బాధ పడుతున్నారని అన్నావు. ఏం బాధలు చెప్పు" అన్నాను. అతని అభిప్రాయం తెలుసుకుందామని. "ఏం లేదన్నా, మన సీ.ఎం.వైఎస్సారేమో అచ్చే ఎలచ్చన్ల ఎట్ల గెలువాలని సాన పరేశాన్ గున్నడు. గా సిన్మ హీరో చిరంజీవి పార్టీ పెడతండంట కద. గాయన గాలి ఎట్లుంటదో ?

టికెట్రానోళ్లందరు ఎం.ఎల్.ఎ.లు గా పార్టీల దూకతరేమో? అని పరేశాన్ ఉన్నడు. బైటికి సెప్తలేడు కాని సాన పరేశాన్ ఉన్నడన్నా" అన్నాడు. "ఎప్పుడూ నవ్వుకుంటూ కనిపించే వైఎస్సార్ పరేశాన్ ఉన్నడంటావేంది యాద్గిరీ?" అన్నాడు. " అన్నా, నిజం. నువ్ సెప్తే నమ్మవ్. కాని సూడు ఎవత్తోనన్న అడిగి తెల్సుకో అన్నా. అచ్చే ఎలచ్చన్లల్ల ఎట్ల గెలవాల? అని సాన లెక్కలు సూత్తుండు. దానికి కొత్త ఆఫీసు బెట్టిండన్నా, నీకు దెల్వదా. పతి నియోజకవర్గం ఓటర్లిస్టు పట్టుకుని ఏ అసెంబ్లీకి ఎవర్ని నిలబెట్టాలి? ఏ కులానికి ఎన్ని ఓట్లు ఉన్నాయి? ఏ పార్టీల ఏ ఏ నాయకులు ఉన్నారు? అవతల పార్టీ ఎవరికి టికటిస్తది? చిరంజీవి పార్టీలకు ఎవరు పోతరు? కాంగ్రెస్ నాయకులెవరన్న పోతరా? సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వకపోతే చిరంజీవి పార్టీల పోతడా? గానిదగ్గర ఉన్న డబ్బులెన్ని? అని లిస్టు తయారు చేస్తండన్నా" అన్నాడు.

ఇంత వివరంగా చెప్పడంతో ఆశ్చర్యపోవటం నావంతైంది. " క్యాంపు ఆఫీసులో ఎక్కడా ఈ కార్యక్రమాలకు జరుగుతున్నట్లు లేదే?" అన్నాను.

"అన్నా, నువ్ సిన్న పోరగానిలెక్క మాట్లాడకన్నా. ఎవలన్న సి.ఎం. క్యాంప్ ఆఫీసులో గియన్ని చెస్తరా. ఏరే కాడ ఒక ఆఫీసు పెట్టిన్లన్న. అక్కడ సాన లెక్కప్రకారం అసెంబ్లీ వారిగా, కులాల వారీగా, లీడర్ల వారీగా లిస్టు తయారు చేస్తున్నారు. గంతే గాదు సెంద్రబాబు అన్నిపార్టీలతో కలిసి మహాకూటమి పెట్త అంటుండు కద, దాని మీద కూడ పరేశాన్ ఉన్నడు" అన్నాడు.

"మరి చంద్రబాబు ఎందుకు పరేశాన్ ఉన్నాడు? అని అడిగాను. ఏం చెప్తాడో ?" అని.

"అన్నా, సెంద్రబాబు పరేశాన్ లేడా? సిన్న పిల్లోన్ని అడిగినా సెప్తడు" అంటూ తిరిగి యాద్గిరే అన్నాడు.

"అన్నా, దేవేందర్ గౌడ్ ఎల్లిపోయిండు. రాయలసీమల శోభ, ఆమె పెనిమిటి నాగిరెడ్డి. ఖలీల్ భాష, కరీంనగర్ నుంచి పెద్దిరెడ్డి పోయిండు. తూర్పుగోదావరి నుంచి జ్యోతుల నెహ్రూ, కోటగిరి విద్యాధర రావు ఆయనే సస్పెండ్ చేసే, గుంటూరులో టి.వి.రావు కూడా పాయె. గంతెందుకు అన్నా తెలంగాణలో దేవేందర్ గౌడ్ వైపు ఎంత మంది పోతారో అని భయానికే తెలంగాణకు సై అందామనే ఆలోసన చేత్తండన్నా" అన్నాడు యాద్గిరి.

"గియన్నికాక, మొన్న విశ్వాస తీర్మానంల ఇద్దరు ఎం.పీ.లు పాయే. తెలుగుదేశం ఎం.పీలే కాంగ్రెస్‌కు ఓటేసిన్లంటే సెంద్రబాబుకు ఇజ్జత్ పోయినంత పనైందన్నా" అన్నాడు యాద్గిరి. ఏం మాట్లాడాలో తెలియక, "కేసీఆర్ ఎందుకు పరేశాన్ ఉన్నాడంటావ్?" అన్నాను మెల్లిగా, ఏమీ తెలియనట్లు.

"అన్నా, మల్ల గట్లనే అడుగుతవ్. దేవేందర్ గౌడ్‌ను మొన్నటి దాకా జై తెలంగాణ అనుమని కేసీఆరే అన్నడు. కాని గిట్ల కొత్త పార్టీ పెట్టి గాయనకే పోటీ అయితడని అనుకోలే గద. గిక్కడ ఏమయిన అంటే తెలంగాణ లీడర్లందరు జై దేవేందర్ గౌడ్ అంటరని గాయన పరేశాన్ ఉన్నడన్న. మొన్నటిదాక కేసీఆర్ ఎం సెప్పిన ప్రజలు ఇన్నరన్న. గిప్పుడు పోటీ అచ్చిండు కద, జై తెలంగాణ అనేటోడు కూడ ఎటు ఓటేత్తడో తెలియదాయె. ఏం చేత్తడు పాపం గాయన టైం బాగ లేదన్న... సెంద్రబాబు లెక్క కేసీఆర్ ది గూడ ఇశ్వాస తీర్మానంల మొఖం నల్లగ అయ్యిందన్న. ఉప ఎన్నికల్ల ఓడిపోయినోల్లు పొంగ, పార్టీల కెల్లి సస్పెండు చేసినంక కూడ గీ ఆలె నరేంద్ర యు.పి.ఎ. సర్కారు కు ఓటేసి పరేశాన్ చేసిండు. ఏం చేస్తడు. మల్ల గాయన సభ్యత్వం రద్దు చేయమని స్పీకర్ చుట్టు తిరుగుతుండన్నా. గిది నిజం. ఇంకా ఢిల్లీ గల్లీలనే తిరుగుతుండు" అన్నాడు యాద్గిరి. "అది సరే, యాద్గిరి... మరి కొత్తగ పార్టీ పెట్టిన దేవేందర్ గౌడ్ కాని, పార్టీ పెట్టబోయే చిరంజీవి కూడా పరేశాన్ ఉన్నారంటవా?"అన్నాను. "అన్నా, దేవేందర్ గౌడేమో పుస పుస తెలుగుదేశానికి రాజీనామా ఇచ్చిండు. తెలంగాణ జై అను, తెలంగాణ జై అను, అని అన్నోళ్ళే గిప్పుడు ఆయన పార్టీలకు ఆస్తలేరు. గీయన



బలం గింతేనా అని ప్రజలు, పేపరోళ్లు అంటరని గాయన పరేశాన్ ఉన్నడు" అన్నాడు యాద్గిరి. తిరిగి యాద్గిరే "అన్నా చిరంజీవి గూడ పరేశాన్ ఉన్నడన్న. పార్టీ అయితే పెడత అన్నడు. కాని ధైర్నమత్తలేదన్న. ఏం మాట్లాడితే ఏమయితదో, తెలుత్తలేదన్నా, గాయన పార్టీ గెలుస్తదో లేదో తరువాత సంగతి కాని ఇప్పుడైతే, మీ ఇలేకర్లతోని, అభిమానులతోనే పరేశాన్ ఉన్నడు. ఇలేకర్లు ఎప్పుడు ఏం రాస్తరో తెలియదు, అభిమానులు ఎప్పుడు ఎవర్ని కొడతరో తెలియదు. గాయనకు నిద్ర పడతలేదట అన్నా" అన్నాడు యాద్గిరి. "సరే యాద్గిరి అందరూ పరేశాన్ ఉన్నరు, అంటున్నావు. అలాంటప్పుడు పరేశాన్ లేనివాడెవడు?" అన్నాను.

"గదేం అన్నా పరేశాన్ లేనోల్లు కూడ లోకంల సాన మంది ఉన్నరన్న. నేనున్న. నువ్వున్నవ్" అన్నాడు యాద్గిరి. "నీ సంగతి సరే, నా సంగతి నువ్వెలా చెపుతావ్? నేను పరేశాన్ లేనా?" అన్నాను ఏం చెపుతాడో అని.

"అన్నా, నువ్ మునపటంత పరేశాన్ గొడ్తలేవన్న. నువ్ కొత్తల హైదరాబాద్ అచ్చినపుడు వార్తలకోసం పరేశాన్ పరేశాన్ తిరుగుతుంటివి. ఎప్పుడు నౌకరి పోతదో అని భయపడ్తుంటివి" అన్నాడు. నేను కల్పించుకుంటూ ఇప్పుడూ "ఆ భయం ఉంది. వార్తలు రాయకపోతే ఉద్యోగం ఊడటం ఖాయం. అందులో ఏ మార్పూ లేదు" అన్నాను. "అన్నా గిప్పుడు నువ్వు ఉద్యోగం ఊడేదాక సూసేదేం లేదన్న. మస్తు పేపర్లున్నయి. మస్తు టి.వి.లు అస్తున్నయి. గీ ఉద్యోగం గాకుంటే ఇంకోటి. తెలుగుల మంచిగ రాసెటోడె దొరుకుతలేడన్నా. అంత ఇంగ్లీసు మీడియంల సదివిన పోరగాళ్ళే అస్తున్నరటన్న. తెలుగుల ఇలేకరి పనికి ఎవరత్తరన్నా" అన్నాడు యాద్గిరి. ఇక ఏం మాట్లాడాలో తెలియక "నీకేం తెలుసు యాద్గిరి. పీత బాధలు పీతవి, సీత బాధలు సీతవి" అంటూ, "సరే యాద్గిరి, మళ్ళీ కలుద్దాం టైం అయింది. ఆఫీసుకు వెళ్ళాలి" అని నడక సాగించాను.

"అన్నా నమస్తే, మళ్ల కలుద్దామే" అన్నాడు యాద్గిరి.

# పండుగలొస్తున్నాయి మరి... !

"హే మాలిక్.. తేరే బందే హమ్..
ఐసే హో హమారే కర్మ్..."

"ఓ యాద్గిరీ...ఎటుపోతున్నవ్.."అని పిలువడంతో యాద్గిరి తల తిప్పి చూసాడు..

"నమస్తే ఇలేఖరన్నా.. నమస్తే.. చాన్దినాలకు అవుపడ్డావ్... ఏడికి పోయినవ్..." ఏం చేస్తన్నవ్.. గదే పేపర్లున్నవా? మారినవా?.. గీమధ్య ఫోను గూడ చేత్తలేవ్.. అన్నాడు యాద్గిరి.

"నా సంగతి సరే నీవేంటి జోరుగున్నవ్... పాట పాడుకుంటపోతున్నవ్... ఏంది ఖుషీ?"

"కాదన్నా... నా పాట ఇన్లే నువ్... మనుషులు మారిపోయింద్రు... మా ఓళ్ళ పన్లు చూడు...వాళ్లని కాపాడు... అని సిన్మ పాట యాదికచ్చింది."అన్నాడు యాద్గిరి.

"మీ ఓళ్ళంటే ఎవరు? ఏం జరిగింది?" అన్నాను.

"గదంత తరువాత మాట్లాడుకుందాం కాని.. చాన్రోజులకు గన్పించినవ్.. చాయ్ దాక్కుంట మాట్లాడుకుందాం ..పా.." అన్నాడు యాద్గిరి..

పక్కనే ఉన్న చాయ్ బండి దగ్గరకొచ్చి చెట్టు కింద కూర్చున్నాం...

తిరిగి యాద్గిరి మొదలు పట్టాడు..

"ఏం అన్నా.. ఏందీ రాజకీయం.. ఎలా తిరుగుతున్నది మల్ల... కొద్దిగ జెప్పు" అన్నాడు...

"నే చెప్పేదేముంది పేపర్ల చదవటం లేదా కాని... నీవే ఏదైన చెప్పు... నాకు పనికొస్తుంది..." అన్నాను.

"నేనేం చెప్పాలన్నా... ఎక్కడ చూసిన అరాచకం... దుడ్డున్నోంది రాజ్యం..." అన్నాడు యాద్గిరి....

"ఏమైంది యాద్గిరి? కొంచెం అర్థమయ్యేటట్లు చెప్పు. నేనేమైన సాయం చేస్తా..." అన్నాను.

"నువ్వేం చేస్తవ్ సారూ! పెద్ద పెద్దోళ్ళతోటే అయితలేదు... ముఖ్యమంత్రి కాదు.... ఆ దేవుడు కూడా ఈ మనుషులను మార్చలేక సప్పుడు సెయ్యకుంట కూసున్నాడు..." అన్నాడు యాద్గిరి...

"యాద్గిరి... మరీ ఎక్కువ చెప్పకు... ఏదో వింటున్నా కదా అని కథలు చెప్పకు... ముఖ్యమంత్రి తల్చుకుంటే కానిదేముంది కాని... ఆయనకు నీ సమస్య గురించి తెలియాలి కదా... ఆయనకు ఎలాగైన తెలిసేటట్టు చెయి... ఆయన మాటంటే మాటే! తప్పకుంట చేస్తాడు. అందర్లాంటోడు కాదు..." అన్నాను.

"సార్... నా ఒక్కడిది కాద్ సార్... మనందరి సమస్య... సమాజం సమస్య..." అన్నాడు యాద్గిరి...

"అయితే మరీ మంచిది... సమస్యేంటో చెప్పు... ఎలాగోలా ముఖ్యమంత్రిని కలువు... అన్నాను... సరేలే... నీ చాయ్ ఏమైంది. అప్పుడే 15 నిమిషాలు తలకాయ తిన్నావు..." అన్నాను...

"సారీ అన్నా మాటల్ల మరిసిపోయిన... ఏక్ మినట్‌ల తెప్పిస్త... అరేయ్ చిన్నా.... దో చాయ్... మంచిగ దేరా! మసాల ఏసి మస్తుగ చెయి..." అన్నాడు యాద్గిరి...

తిరిగి మల్లీ.... "అరేయ్ చిన్నా జల్దీ తేరా సార్ జరకోపం మీదున్నడు..." అన్నాడు... యాద్గిరి...

"నాకేం కోపం... లేదు. అసలు విషయం చెప్పలేదు..." అన్నాను.



"ఏం లేదన్నా.... మా ఏరియాల బోనాల్ పండుగ చేస్తన్నరు... మీ కాడ అయిందా?..." అన్నాడు..

నేను చెప్పేలోపే తిరిగి... "ఒక్క బోనాలేందన్నా... గణేష్ నవరాత్రులు, దుర్గా పూజ, రంజాన్, బక్రీద్, క్రిస్మస్..... ఒకటేందన్నా... ప్రతి పండుగ ఇంట్ల చేసుకునేది పోయి బజార్ల చేరుతున్నరన్న..." అన్నాడు.

" అరె... సామూహికంగా పండగ జరుపుకుంటే మ్రంచిదే కదా... మనుషుల్లో స్నేహ భావం పెరుగుతుంది... మత సామరస్యమూ వెల్లివిరుస్తుంది కదా... నీకేం నష్టం "... అన్నాను...

"పో అన్నా, నువ్ గట్లనే అంటవ్... గీ పండుగల పేరు మీద అరాచకం సృష్టిస్తున్నరన్న... నీకు తెలుసుకదన్న గణేష్ నవరాత్రుల పేరు మీద జబర్దస్తీ చందాలు వసూలు చేస్తరు... ఆళ్ళను అడిగేటోడే లేరు..." అన్నాడు...

మళ్ళీ అతడే... "అన్నా బోనాలు పేరు మీద మా గల్లీల కూడా వసుల్ చేసినారన్న..... చేస్తే చేసింద్రు... ఒక్క పోశమ్మ గుడి కాడ కాదన్న మొత్తం గల్లీ అంత మైకులు పెట్టింద్రు... లైట్లు పెట్టింద్రు..." అన్నాడు...

"నీకేం నష్టం అన్నాను అసహనంతో... అన్నా గట్ల అనకే... మా ఇంటి ముందట... గలుమ కాడనే... ఒక చెట్టుకు మైకు కట్టింద్రన్నా.... పొద్దుగాల్నే పాటలు పెట్టింద్రన్నా... ఇక మావోడు... సిన్నాడు ఝుల్లుమని లేసిండు తెల్లారంగనే ఆ పాటలకు ఏడుస్తుండు... ఎంత సముదాయించిన ఆగలే... ఇక నా పెళ్ళం సంగతి నీకు తెలుసు కద... సదువుకున్నదాయె... నాకెయ్ సూసింది... ఏం జూత్తున్నవ్ పోయి ఆ మైకు తీయించరాదన్నది...

నాకేమో బయం బట్టింది. పోయి ఆళ్ళకు చెప్తే... ఆళ్ళు ఈపు పలగొడ్తరు. ఏం చెయ్యాలో... తోచలేదన్న...

అటు ఇటు సూసి కొంచెం ఆలోచించి మా అన్నోళ్ళింటికి పోదాం పద... ఆడనే అన్నం కూడా తిందాం అన్నా... దాంతో నా పెళ్ళం శాంతించి.. పిల్లాన్ని ఎత్తుకొని, తొందర తొందరగా బయల్దేరింది... నా ఇస్కూటర్ తీసిన.. మా ఆమె ఎనుక కూసున్నది... కొద్దిగ దూరం కూడ పోలే... ఆ బోనాలు జులుస్ తీస్తున్నరు.. నా పరిస్థితి ఎట్లున్నదంటే " ఇడువు మంటే పాము క్కోపం, కొరుకు మంటే కప్పకు కోపం " ఏం చేయాలో తెలియలే... కొద్దిగ హిమ్మత్ చేసి ఒక " వాలెంటర్ "ని పిలిసి అన్నా కొద్దిగ తొవ్వి ఇప్పియ్యవే... ఎల్లిపోత... పిల్లగాన్ని ఆస్పిటల్ తీసుకుపోవాలె... అని అబద్ధం చెప్పిన...

" వాలెంటర్ " సూటిగ చూసిండు... మల్ల ఏమన్కొన్నడో ఏమో... సారీ అన్నా.... తొవ్వ జేస్త ఆగు అని " పుర్ర్ " అని నోట్లున్న సీటి గొట్టిండు... గా సప్పుడుకు నా పెళ్ళం ఒళ్ళో పండుకున్న సిన్నాడు మల్ల ఉలిక్కిపడ్డడు... నా పెళ్ళాం నాకేసి పెద్ద పెద్ద కళ్ళు తీసి సూత్తంది. నేనేం చేయాలి.... గా వాలెంటర్ దగ్గరేమో గుప్పు మని కల్లు వాసనచ్చింది. ఏమన్నంటే ఆడు తాగున్నడు... పంచ్యాయితైతది... నేను సప్పుడేకున్న... సోచాయిస్తున్న... మనసులనే.

"మనం ఎటు పోతున్నాం? ఒక వైపు.... ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో అభివృద్ధి చెందుతూ అమెరికోంతోటి పోటీ పడుతుంటే... ఈడ గల్లీలల్ల... దేవుడు... ధర్మం... భక్తి... గీ పేరుతో ఈ లొల్లేంది?"

"భక్తి అంటే మనసుకు ప్రశాంతతనిచ్చేదిగా ఉండాలె కాని ఇట్ల లొల్లి చేయ్‌మని ఏ పుస్తకంల రాసి ఉన్నది?... ఏ ముఖ్యమంత్రి ఈళ్ళకు ఇట్ల చేయమని చెప్పిండు? ఏ గురువు (పీఠాధిపతి) చెప్పిండు?... చిన్న పోరగాళ్ళు రోడ్ల మీద డాన్సులు చేస్తుండేంది?... ఏదో సల్లగ పూజ చేసుకొని ఇండ్లండ్ల ప్రశాంతంగా ఆడాలి కాని ఈ లొల్లేంది. ఈ పెద్ద పెద్ద బ్యానర్లేంది?... ఈ కరెంటేంది?... దీని గురించి పట్టించుకొనే వేడేవడన్నా ఉన్నాడా?..."

"అప్పుడే మల్ల పుర్‌ర్‌ర్... అన్న విజిల్‌తో చూసిన... వాలెంటర్ అన్న పోనియ్యవె... జల్దీ... మల్ల జనాలొస్తే నాతోటైతే గాదు మరి...అన్నాడు. అదే సందని ఇప్పిడుగ స్కూటర్ పోనిచ్చిన..."

అన్నా! ... ఇప్పుడు సెప్పు... ఇది మన ముఖ్యమంత్రి మారుస్తడా? అన్నాడు యాద్గిరి.

దానికి జవాబు దొరక్క చేతిలో వున్న కప్పు చాయ్‌ని గుటుక్కున మింగి సరే యాద్గిరి... "మళ్ళీ కలుద్దాం... అప్పుడు తీరిగ్గా మాట్లాడుకుందాం" అని బుర్ర గోక్కుంటూ బయల్దేరాను.

అప్పుడు గుర్తొచ్చింది వాడు పాడే పాట.

'హే మాలిక్.. తేరే బందే హమ్..

ఐసే హో హమారే కర్మ్...'

ఎవరో మహాత్ముడు ఎంత చక్కగా రాసాడు " హాట్సాఫ్ " అనుకున్నాను లోలోపల.



# రాజకీయం... మాయ?

"మాయ... మాయ.... అంతా మాయ...." పాడుకుంటూ వెల్తున్న యాదగిరిని చూసి పిలిచా..."ఓ యాద్గిరి... యాద్గిరీ...."

వెనక్కు తిరిగిచూసాడు దూరంగా ఉన్న నేను కనబడకపోయేసరికి తనను కాదనుకొని అటూ ఇటూ మరోసారి చూసి ముందుకు అడిగేసాడు.

చాయ్ బండి దగ్గర నున్న నేను కొద్దిగా బయటికొచ్చి తిరిగి యాద్గిరీ. ఇటు..ఇటు... చూడు" అని పిలిచాను.

ఈ సారి యాద్గిరి నా వైపు చూడటంతో నేను చేయిపైకెత్తి ఇటు రమ్మంటూ సైగ చేశాను. నన్ను చూసిన యాద్గిరి "నమస్తే ఇలేకరన్న! చాల్దినాలాయె... కన్పించలే? ఏం ఫుల్లు బిజీగున్నవా?" అన్నాడు.

"ఏం బిజీ యాద్గిరీ! నీకు తెలుసుగా రాష్ట్రంలో రాజకీయాలు... ధర్నాలు... రైతు గర్జన... వికలాంగుల ధర్నా... సర్వజన సమ్మేళనం" ఇవేగా నీకు తెలియదా?" అన్నాను అవునన్నా "పేపర్లసదువుతున్న... ఫుల్లుగ రాస్తున్లు పేపరోళ్ళ పనేగది కదా!" అన్నాడు. "అదేంది యాద్గిరి...నీ మాటల్లో వెటకారం ధ్వనిస్తోంది. ధర్నాలు.. రాస్తారోకోలు చేయట్లేదా? అందుకే రాస్తున్నాము". మా సొంత వార్తలు రాయం కదా? అన్నాను.

"అదే అన్నా నేనేం తప్పు చెప్తలేను. ఉన్నదే రాస్తున్రు కాని కొంచెం మసాల బెట్టి రాస్తరు. న్యూస్ కాదు దానికి ముందు ఫ్యూస్ కూడా జోడిస్తన్రు కదా! అదే అంటున్నాను" అన్నాడు యాద్గిరి. యాద్గిరికి ఈ సారి రాజకీయ నాయకుల మీదే కాదు, పేపరోళ్ళమీద కూడా కోపమొచ్చినట్లుంది. అని లోలోన అనుకుంటూ చాయ్ దాగ్తవా యాద్గిరి? "నేను ఇప్పుడే తాగాను" అని బాబూ ఒక చాయ్ తే అంటూ చేయి ఊపాను. టీ బండి వైపు చూస్తూ... తిరిగి నేనే "ఏం యాద్గిరి జోరుమీద వెల్తున్నావు ఏదో పాట పాడుకుంటున్నావు నీలో నీవు అన్నాను"

"ఏం లేదన్నా. గదేదో సిన్మల్ల.. హీరో.. రజనీ కాంత్ అనుకుంట మాయ... మాయ.. అనే పాటున్నదన్న దాన్ని మార్చి పేరడి చేస్తన్న" ..అని అన్నాడు యాద్గిరి.

"ఎలా? నాకు ఒక్కసారి చెప్పు వింటా.." అన్నాను. దాంతో సిగ్గు పడుతూ యాద్గిరి నాకేం అస్తదన్న? నీ ముంగల నేను సిన్న పిల్లోన్ని నువ్ ఇలేకరివాయె. నీ అంత తెలివి నా దగ్గరుందా? అన్నాడు. అదేం లేదులే చెప్పు నాకంటే నీవే తెలివికల్లోడివి చెప్పు అన్నాను. ఈ లోపు చాయ్ ఇచ్చాడు టీబండి పిల్లోడు. చాయ్ తాగుతున్నాడు యాద్గిరి.

"ఏం లేదన్నా! మల్ల ఎలచ్చన్ల టైం దగ్గరపడ్తునది కదా, మన లీడర్లందరు బాగా ప్రజలమీద ప్రేమ చూపుతున్నారు. దాంతో సీన్మా పాటను పేరడిగా పాడిన.. అన్నాడు యాద్గిరి.

నేను శ్రద్ధగా వింటున్న తీరును చూసి తిరిగి యాద్గిరి "అదే అన్నా గా పాట మాయ మాయ అంతా... మాయ... మన అసెంబ్లీ మాయ..."

రాజకీయం మాయ..., నాయకుల మాయ..., పార్టీలేవయినా... నాయకులందరు ఒకటే ఒకటే, వారి మూలాలన్నీ ఒకటే.

ప్రజాసేవ ముసుగులో అందరూకు చేసేది షేవే... షేవే... అని మార్చిన" అన్నాడు.

"ఇంకా ఇలాంటివి తయారు చెయ్యి. నీకు పేరు వస్తుంది" అన్నాను. "పేరు కోసం కాదన్నా, ఈ మధ్య గీ టీవోల్లు, ప్రజావాణి అని ఓ కార్యక్రమం తీసేదానికి మాకాలనీకి వచ్చింద్రు. రాజకీయాల మీద నన్ను అభిప్రాయం చెప్పుమన్నారు. గప్పుడు పాట పాడిన" అన్నాడు యాద్గిరి. అసలు విషయం అన్పించింది. ఇదంతా మాయ అని అన్నాను, యాద్గిరి. మనసులు మాట తెల్సుకుందామని.

"ఏ ముందన్నా? పోయిన ఎలచ్చన్లల్ల వై.ఎస్. రాజశేఖర్ రెడ్డేమో చంద్రబాబు నాయుడు పెద్ద పెద్ద కంపినోళ్ళకు భూములు పంచుతుండు. గరిబోళ్ళకు గజం జాగ కుండా మిగలది అని పాదయాత్ర జేసిండు. కరెంటిస్త అన్నాడు."

"సరే కదా, అనుకున్నాం. మాగల్లీల అందరం కూసోని కాంగ్రెస్‌కు ఓటేద్దాం అనుకొని ఓటేసినాం.వైఎస్సారేమో సి.ఎం. అయినాంక వ్యవసాయానికి ఉచిత కరెంటును, చిన్న సన్నకారు రైతులకు పరిమితం చేస్తున్నట్లు మాటమార్చిండు. చంద్రబాబు గిప్పుడు వరికి మద్దతు ధర ఇయ్యాలని రైతుగర్జన పెట్టిండు, పంటఋణాలన్నీ మాఫ్ చెయ్యాలని అంటాడు. రైతులకు 3 శాతం వడ్డీకే లోన్లు ఇయ్యాలె అంటాడు. బీజేపోల్లేమో-సెంటర్ల గవర్నమెంటు ఉన్నప్పుడు తెలంగాణ అంటే సప్పుడు చెయ్యలె. ఇప్పుడు మల్ల తెలంగాణ కావాలంటన్లు. ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్నవాళ్ళ మాటలు వాళ్ళు మార్చిపోయిండ్లుకాని పెజలు మరవలేదు. రామమందిరం అన్నారు. వాళ్ళు పవర్లో ఉన్నప్పుడు ఆ మాటే మార్చిండు. ఏమన్నంటే మాకు పూర్తి మెజారిటీ రాలేదు అంటారు. మరి పూర్తి మెజారిటీ కాకుంటే గవర్నమెంటు ఎందుకు చెయ్యాలె? టి.ఆర్.ఎస్ చంద్రశేఖర్ రావేమో మల్ల నిజాంను చాలా మంచోడు అంటాడు. అదే నిజాం జమానలో రజాకార్లు తెలంగాణల గరీబోళ్ళకి, దళితులను ఒక్క తీరుగా గోస పుచ్చుకున్నాడు. అది పోనీ గాని సర్కారు బాగుండేనా అంటే అది లేకుండే, దొరలు, పటేళ్ళు, పట్వారీలు, ఊళ్ళల్ల ఎంతగొస పుచ్చుకున్నారో అప్పుడే యాద్‌మార్సిండా? సూసిన ఆడదాన్ని వదలలే, ఆఖరికి మంచి కోడి కన్పిస్తే దాన్ని కూడా ఇడ్వలేదప్పుడు. దాన్ని కోసి బిర్యాని వండుకొని తినేదాక నిద్ర కూడ పోకపోయేటోళ్ళు. గోండులకు పెట్టిన గోస సూసి కొమ్మురం భీం తుడుం మోగించిండు. పాణాలు పోగొట్టుకున్నాడు. కాని మల్ల ఓట్లకోసం నిజాం సాలా మంచోడంటాడు. ఏ గల్లీల ఏ చెట్టును, పుట్టనడిగినా గానికి ఎంతో మంది పెండ్లాలుండే అంటారు. నిజాంకు ఖిలాఫ్ మాట్లాడిన షోయబుల్లాఖాన్‌ను పబ్లిక్‌గా సంపిండంట? గయన్ని మర్సిపోయిండు? అది పోనీ గీ రాంచంద్రరావేంట.

గదే మాజీ అడ్వకేట్ జనరల్ సర్వజన సమ్మేళనం పెట్టండట చంద్రబాబు పవర్లున్నప్పుడు గన్ని రోజులు అడ్వకేట్ జనరల్ పదవిలుండే ఎప్పుడైన ఒక గరీబోన్కి న్యాయం చెయ్యాలని, పైసలు తీస్కోకుంట కోర్టుల వాదించిండా? గంతెందుకు ఎంతో మంది ఆళ్ళ కులమోళ్ళు ఆళ్ళ బాపనోల్లల్ల గరీబోళ్ళు ఉన్నారు. ఆళ్ళకు ఏమన్న సాయం చేసిండా? సాయం చేయాలంటే రాజకీయాలే కావాల్నా? గన్ని పైసలున్నయ్. ఒక్క రోజన్న ఫీజు గట్టక సదువు ఆపేసిన పోరగాళ్ళకు ఫీజు గట్టిండా? ఒక్కని పేరేందుకు అన్నా! రాజకీయముల అచ్చే చానమంది గంతే... అంతా మాయ.. మాయ... రాజకీయమే ఒకమాయ... ఆళ్ళకు లాభం లేకుంట ఏం జేత్తలేరు. మన పెజలేమో గొర్రెల మందేకదా? గొర్రె ఎవల్ని నమ్ముతది? కట్కోన్ని నమ్ముతది. గంతే" అన్నాడు. పెద్ద లెక్కరిచ్చి యాద్గిరి. యాద్గిరి కోపం చూసి లోలోన నవ్వుకుంటూ "కనీసం నీకు నీ అభిప్రాయం చెప్పే స్వాతంత్ర్యముంది. ఒక విలేఖర్నయిన నాకు నా అభిప్రాయాలను, ప్రజాభిప్రాయాలను వ్రాసే స్వాతంత్రం లేదు" అనుకున్నాను మనసులో. పాపం యాద్గిరి కేం తెలుసు. మేనేజిమెంట్ల పెత్తనాలు విలేకర్లపాట్లు "సరే? యాద్గిరి వస్తాను" అన్నాను. నిజాన్ని నిర్భయంగా చెప్పిన యాద్గిరిని మనసులోనే అభినందిస్తూ......



# తప్పెవరిది ?

"తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు.

విశ్వదాభి రామ వినుర వేమ...."

ఏంది యాద్గిరీ? .. ఎప్పుడూ సినిమా పాటలు పాడుతుండేవాడివి. వేమన పద్యాలు పాడుతున్నావు? అనడంతో వెనక్కి తిరిగి చూసాడు యాద్గిరి.

నమస్తే అన్నా! చాల్దినాలాయె కన్పించక .. అన్నాడు యాద్గిరి. మళ్ళీ అతడే? ఎందన్నో, ఈద్‌కా చాంద్ అయినవ్ గదే పేపర్లున్నవా? మారినవా? పేపర్లు, కొత్త పేపర్లు టీ.వీల కేమయిన పోయినావా? అన్నాడు.

ఇంకా ఎక్కడికి పోలేదు. అదే పేపర్లో ఉన్నాను అన్నాను.

"అరే గదేందన్నా నీవు సాన సీనియర్ కదా ఐ.టి.బూమ్ లాగ ఇలేఖర్లకు కూడా మన రాష్ట్రంలో సాన డిమాండ్ అచ్చిందట కదా! అన్నాడు యాద్గిరి.

సరేలే... నువ్వన్నదీ నిజమే. కానీ ఇప్పుడున్న కష్టాలు ఇప్పుడు ఉన్నాయి. ఇప్పుడే కాదు. ఎప్పుడు ఉంటాయి. సీత బాధలు సీతవి. పీత బాధలు పీతవి అన్నట్లు అన్నాను.

"గదేందన్న అంత నిరాశగున్నవ్. అందరూ ఖుష్ అయితుంటే నువ్వేమో గట్ల మాట్లాడతవ్ అన్నాడు" యాద్గిరి.

"సరేలే నడుస్తూ మాట్లాడుకుందాం పద అంటూ టాపిక్ మారుద్దామని" చాయ్ తాగుదాం పా... అన్నాను. సరే అన్న ఛాయ్ తాగుదాం కాని- ముందు ఈ సంగతి చెప్పన్న, కొత్తగా ఎన్.టి.వి., టి.వి 5, సాక్షి, ఈ వారం, ఈ భూమి - ఎన్నో కొత్త పత్రికలు టివిలల్లా జీతం డబుల్ ఇస్తున్నారట. నిజమేనా? నువ్వెందుకు పోతలెవ్" అన్న అన్నాడు యాద్గిరి.

"టాపిక్ మారుద్దామని ప్రతిదానికి ఏదో కారణం ఉంటుంది. టైం రావాలి కదా... అయినా అవి నిలదొక్కుకోవాలి. అందుకు, ఒకరితో పోటీ పడాలి... ప్రజలను ఆకర్శించాలి" అన్నాను.

అంతలో ఛాయ్ బండివద్దకు రావడంతో యాద్గిరి.

"అరేయ్ చిన్న దో ఛాయ్ తేరా? జబర్దస్త్ చేయాలే" అని అరుస్తూ అన్నా పోటీ అంటే గుర్తొచ్చింది. మీ మధ్యేకన్న ఈ మధ్యేకాదన్న రాజకీయాల్లో పోటీ పెరిగినట్లున్నది. ఒకళ్ళ మీద ఒకళ్ళు ఏం తిట్టుకుంటురన్న" అన్నాడు.

నేనేం మాట్లాడ కుండా తలాడించాను.

యాద్గిరి చెప్పుకుంటూ వెల్తున్నాడు. "అన్నా... ఈ మధ్య ముఖ్య మంత్రిని ఏమో అన్నదని కాంగ్రెస్ నాయకురాలు గంగా భవాని - తన గ్యాంగ్‌ను తీసుకుని రాజకుమారి ఇంటకాడికిపోయి లొల్లి చేసిందట. ఏందో కోస్త కోస్త అని కూడ అన్నదట, అన్నా! టి.విల పుల్లు చూపింద్రు కదా..."

యాద్గిరి వైపు చూస్తున్న నేనేమి మాట్లాడకుండానే తిరిగి - అన్నా! గి సిన్మా హీరోయిన్ రోజా గూడ టి.ఆర్.ఎస్ ప్రెసిడెంట్ కె.సి.ఆర్ ని రాత్రంత తాగుతాడు, పొద్దుపోయ్యేదాక పంటండు. రాత్రి

బార్.. పగలు దర్బార్ అన్నదట" అన్నాడు నా వైపు చూస్తూ.

నేనేమి చెప్పాల్లో అర్థం కాక అవును. ఇవన్నీ వివాదములు అయ్యాయి కదా! అన్నాను. తప్పించుకోవాలని....

"అదే అన్న .. మీ పేపరోళ్ళు అది తప్పు ఇది తప్పు అంటారు కాని మీ తప్పులు మీకు తెలియవా? అన్నాడు నిలదీస్తూ యాద్గిరి.

చాలా కోపంగా ఉన్నట్లున్నాడు. సరేలే ఆయన అభిప్రాయం ఏమిటో తెలుసుకుందామని "పేపరోళ్ళు ఏం తప్పు చేశారు. మంచిగా రాస్తే విలేఖర్లు మంచివాళ్ళు.. వ్యతిరేకంగా రాస్తే చెడ్డోళ్ళు... ఇదంతా మామూలే కదా.. నువ్వు మమ్మల్ని తప్పు పడ్తున్నవంటే, నేనేం చెప్పాలి" అన్నాను.

దాంతో యాద్గిరి అది కాదన్నా లీడర్లంటే తప్పులు మాట్లాడతారు, తప్పులు చెస్తారు. అందుకే వాళ్ళను ప్రజలు ఓడిస్తారు. కాని ప్రజాస్వామ్యంను కాపాడి ప్రజల అవసరాలను గుర్తించి "మెరుగైన సమాజం కోసం" భవిష్యత్తుకు మార్గం చూపే పత్రికలు, టివి వోళ్ళు మీరే తప్పు చేస్తే ఎలాగన్న! అన్నాడు.

ఇరుక్కు పోయాను భగవంతుడా అనుకుంటూ "అసలేం తప్పు జరిగింది? కొంపలు అంటుకు పోయినట్లు ఇవ్వాళ మా మీద పడ్డావెందుకు?" అన్నాను.

అంతలోనే ఛాయ్ ఇవ్వడంతో ఛాయ్ తాగుతూ వింటున్నాను యాద్గిరి ఏం చెబుతారో అని.

"అన్నా! నిజం చెప్పు అన్నా! నువ్వు కరెక్టు మాట్లాడతవ్ అనుకుంటే గిదేందన్న చెప్త లేవు. తమ్ముడు తనవాడైన ధర్మం చెప్పాలి అంటావు కదా నువ్వు" అన్నాడు.

తిరిగి యాద్గిరి "అన్నా నువ్వు చెప్పన్న గంగా భవాని గొడువ, రోజా లొల్లి అంత పొద్దందాక టివిల్ల సూపిచ్చిన్రు. సరే మన లీడర్లు ఇసొంటళ్ళని పబ్లికు దెలవాలని సూపిచ్చిన్రు. తరువాత రోజా తిట్టిందాని మీద అద్దగంట కొచ్చన్ అవర్ చూపిండ్రు కదా. అదీకాక చిరంజీవి బిడ్డ లవ్ స్టోరి - గదే శ్రీజ పెండ్లి చేసుకున్నది ఫుల్లుగ చూపించిన్రు. తరువాత చిరంజీవి రియాక్షన్ ఏం ఉండది అని చూపించున్రు. చిరంజీవి తమ్ముడు పవన్ కళ్యాణ్ తుపాకి సరెండర్ చేసింది. కామన్ మ్యాన్ ప్రోటెక్షన్ ఫోర్సు గురించి నిమిష, నిమిషానికి చూపించారు. వార్తను వార్తగా చూపించకుండా ఒక్కో టివిలో ఒక్కోక్క రకంగా చూపించారు. ఆ మధ్య పిల్లోడి కిడ్నాప్ గురించి గొప్పగా చూపించారు. గివ్వన్ని ఒక్క ఎత్తైతే రోజు క్రైం ఫైల్ అంటూ ఎవరెలా నేరాలు చేస్తున్నారో, ఎలా చెయ్యొచ్చో అని, ఆలోచన రాని వారికి సచిత్ర కథనంలో కల్పిత పాత్రలతో ప్రతి పూట, ప్రతి దినము చూపిస్తున్నారు. అన్నాడు యాద్గిరి గుక్కతిప్పుకోకుండా.

"టివిల్లో చూపిస్తే ఆ నేరాలు మీరు చేయమని అర్థమా?" అన్నాను తప్పించుకోవాలని, యాద్గిరి కోపంగా చూస్తూ "అన్నా, నువ్వు గట్లంటవేందే! మొన్న మా గల్లీల పోరగాళ్ళు గోళీలు ఆడుకుంట, ఆడుకుంట కోట్లాడుకున్నాడు. ఒక పోరడు మొత్తం గోళీలు ఓడిపోయిండంట ఏడ్చుకుంట కుసున్నాడు. గంతల ఇంకో పోరడు ఎక్కిరించిండంట ఆనికి కోపమోచి పక్కనే ఉన్న ఓ పెద్ద బండ లేపిండు. సంపుత... నా కొడకా... తల మీద ఏస్తే దెబ్బకు నీళ్ళడుగకుండా సస్తవ్" అంటే, గోళీలు గెలిసిన పోరడు భయంతో ఉరికిండు. నేను గంతల్నే ఆడికి చేరిన, బండ లేపిన పోరన్ని ఆపి సముదాయించి పంపిచ్చిన, నేను పోకుంటే ఆ పోరడు ఆన్ని సంపుతుండే " అన్నాడు. ఏం జవాబు చెప్పాలో అర్థంకాక మిన్నకున్న నన్ను చూసి యాద్గిరి మళ్ళీ "అన్న గప్పుడు వేమన ఎన్నో పద్యాలో రాసిండు గదా. నాసిన్నప్పుడు సదివిన. గందుకే నేమో

తప్పు లెన్నువారు తుడోపతండంబు


నురికజనుల కెల్ల నుండు తప్పు
తప్పు లెన్నువారు తప్పులెరుగరు
విశ్వదాభి రామ వినుర వేమ. అని రాసిండు" అన్నాడు. "సరే యాద్గిరి నువ్వన్నది నిజమే కాని ప్రజలు చూస్తున్నారు కాబట్టి టివిలు చూపిస్తున్నాయి. ఓట్లు వేస్తున్నారు కాబట్టే రౌడీలు, భూకబ్జాదార్లు ఎలక్షన్లల్ల నిలబడ్తున్నారు. తీరా నాయకులైన తరువాత ఇలా అంటే ఎలా?" అన్నాను నేను.

"అన్నా మళ్ళీ నువ్వు ఓట్ల గురించి మాట్లాడతున్నావ్ మొత్తం ఓటర్లల్ల పోలయ్యే ఓట్లె 50-60 శాతం ఉంటలేవు. పోటీ చేసేటోళ్ళు ఇద్దరు ముగ్గురే ఉన్న ఆళ్ళకు ఓటేసేటోళ్ళు కంటే, ఈ ఎలక్షన్ మీద నమ్మకం లేక ఓటెయ్యనోల్లే ఎక్కువ ఉంటరన్నా" అన్నాడు.

మళ్ళీ అతడే - "మెజార్టీతో గెలిచామంటారే తప్ప మెజార్టీ ఓటర్లు నిలబడ్డ ఎవరికి ఓటెయ్యలేదని ఎందుకనరన్న! గిట్ల మాట్లాడితే నక్సలైటంటరన్న" అన్నాడు. చర్చను ముగిద్దామని "మళ్ళీ కలుస్తా యాద్గిరి... ఆఫీసు టై మైంది" అంటూ కదిలాను.

# ఆట... ఆట...
# తప్పదు ఈ బతుకాట...

"యాద్గిరీ... బాగున్నావా? ఏంటి జోరుమీదున్నావు?" అని నేను పిలవడంతో యాద్గిరి పాడుతున్న పాట ఆపి వెనక్కు తిరిగాడు. నన్ను చూసి... "నమస్తే ఇలేఖరన్నా! "నమస్తే! చాల్రోజులాయె.. కన్పిస్తలేవ్... బిజీయా? ఏంది?" అన్నాడు.

"ఏం బిజీ యాద్గిరీ.. మా పరిస్థితి తెలుసు కద నీకు, ఎప్పుడూ ఎవరో ఒక నాయకుని చుట్టూ తిరుగుతూనే ఉంటాం కదా!" ఉద్యోగం చెయ్యాలి కదా! అందుకు వార్తలు కావాలి కదా! ... అన్నాను నేను.

" ఏందన్నా సంగతులు... రాజకీయాలు గరం... గరంగున్నట్లున్నయి. ఢిల్లీ సంగతులు ఏమన్న చెప్పన్నా...?" అన్నాడు.

యాద్గిరి తిరిగి "అన్నా ఏం చాయ్ పానీ ఏం లేదా?" అన్నాడు. "చాయ్‌దేముంది ఎన్నిసార్లైనా తాగొచ్చు. నడు బాయ్ తాగుదాం" అంటూ చిన్న చాయ్ బండి దగ్గరకు నడిచాను.

స్టూల్ దగ్గరకు లాక్కొని కూర్చుంటూ "అన్నా కొత్త సంగతులేమన్నా ఉన్నాయా?" అన్నాడు..... "నీకు తెలియనివి ఏమున్నాయి యాద్గిరి... నువ్వే చెప్పు... ప్రజలేమనుకొంటున్నారు? రాజకీయాల గురించి..." అన్నాను.

"ఏముందన్నా... మల్ల ఎలచ్చన్లొచ్చేట్లున్నయి గదా... మొన్న సెంద్రబాబు కూడా గదేందో మూడో ప్రంటు పెట్టిండట కదా" అన్నాడు.

"ఔను! యునైటెడ్ నేషనల్ ప్రోగ్రెసివ్ అలయెన్స్... యు.ఎన్.పి.ఎ. అని పేరు పెట్టారు అన్నాను.

"అదేందన్నా పేరు కూడా కాంగ్రెసోళ్ళ ప్రంటులాగనే ఉన్నది. సేమ్ టు సేమ్ పేరు పెట్టింద్రు" అన్నాడు.

"నాకేం అర్థం కాక సేమ్.. టు.. సేమ్.. ఏమిటి?" అన్నాను.

"గదే అన్నా కాంగ్రెసోల్లేమో... "నేషనల్ ప్రోగ్రెసివ్ అలయెన్స్, ఎన్.పి.ఎ. అని... బీజేపోల్లేమో "నేషనల్ డెమోక్రెటిక్ అలయెన్స్" అని కదా పేరు పెట్టినారు. ఈళ్ల పేర్ల "యునైటెడ్" తీసేస్తే ఏమైతది. అదే పేరొస్తది. పేరేమో కాంగ్రెసోళ్ళ లాగుంటే... పనేమో బిజేపోళ్ళలాగా చేస్తున్నరా? ఏంది? ఎట్లయిన అపోజిషన్లున్నరు గదా..." అన్నాడు.

మళ్లీ యాద్గిరే "ఏమో అన్నా! చెప్పలేం ఎప్పుడైన ఆళ్ళతో దోస్తానా చెయ్యాల్సి వస్తదని అటూ... ఇటు గాకుండ పేరు పెట్టింద్రేమో... ఎట్లయిన సెంద్రబాబు తెలివే తెలివి గద..." అన్నాడు యాద్గిరి.

"ఎందుకలా అంటున్నావు... పేరులో కూడా తప్పుపడ్తున్నావా?" అన్నాను నేను.

"తప్పా...?" నేనేం తప్పు పడ్తలేనన్నా? సెంద్రబాబు తెలివి గురించి చెబుతున్నా... నీకు దెలవదా



కాని! మామనే గద్దె దించి... పెజాస్వామ్యమని నమ్మించిండు... అన్నాడు" యాద్గిరి.

"అవన్నీ పాతవైపోయినైగాని, కొత్తవేమన్నా చెప్పు" అన్నాను.

"కాదన్నా... మా ఊళ్లె దాన్ని థర్డ్‌ప్రంట్ కాదు... ఓడిపోయిన ముఖ్యమంత్రుల క్లబ్ అని చెబుతున్నారన్నా... క్లబ్... అంటే... టైం పాస్‌కు పోతరు కదా... అక్కడ పత్తాలాట, క్యారంబోర్డు, అన్ని ఆడ్తరట కద... గట్లనే ఈళ్ళు ఓ క్లబ్ పెట్టిన్రు... ఆటల ఓడతమని తెలిసీ కొందరు పత్తాలాట ఆడి డబ్బులు గొరిగిచ్చుకుటరన్నా... గట్లనే మొన్న రాష్ట్రపతి ఎలచ్చన్లల్ల ఓడతడని తెలిసి... బీజేపోళ్ళు కేండేట్‌ను నిలబెట్టిన్లు అన్నాడు..." యాద్గిరి.

తల దిమ్మెక్కి... మరింత శ్రద్ధగా వినడానికి ముందుకు జరిగాను. నా ఇంట్రెస్టు చూసి రెట్టించిన ఉత్సాహంతో యాద్గిరి చెప్తున్నాడు.

"అన్నా... మా వూర్లల్ల ముండబొడ్లు (అంటె భర్త చనిపోయినోల్లు) చమించాలన్నా... విధవరాండ్లు... మా తెలంగాణాల గట్లనె అంటరు... కొంచెం రఫ్ గుంటది. ఏమనుకోకన్నా..." అన్నాడు.

"ఏమనుకోనులే... నీ సంగతి తెల్వదా... ఆ తర్వాత చెప్పు..." అన్నాను.

"భర్త పోయినోల్లందరూ... కొన్ని రోజులు ఎటూ బయటికెల్లరు... ఇక ఒక కాడ చేరి ఒకటే ముచ్చట్లాడుకుంటరు... ఒకళ్ళ బాధలొకరు చెప్పుకుంటరు. అట్లనే మన ఓడిన ముఖ్యమంత్రులందరూ... ముచ్చట్లాడుకునే దానికి థర్డ్‌ప్రంట్ అనే క్లబ్ పెట్టిన్రు". అన్నాడు. మళ్లీ అతడే "వాళ్ళేం మాట్లాడుకున్నారో తెలుసా?" అన్నాడు.

"అదేం కాదులే అంటూనే... ఆసక్తిగా వాళ్ళేం మాట్లాడుకున్నారంటావ్ నువ్వు?" అన్నాను.

"అన్నా... ఒకాయనేమో... "నేను ఎట్ల ఓడిపోయిననో నా కింతవరకు తెలుస్తలేదంటడు, ఓడే ఛాన్సే లేకుంటే. కింది దాకా జబర్దస్త్ ప్లాన్ చేసిన... సెల్ ఫోన్ నెంబర్ కూడా ఇచ్చిన... కాని ప్చ్... లాభం లేకుండ పాయె..."

ఇంకొకాయన... "ఓడితే ఓడిన... ఈ సారి పక్కా నా గవర్నమెంట్ ఫాం అవుతది... నో డౌట్... గవర్నమెంట్ అంతా పిచ్చి తుగ్లక్ పన్లు చేస్తున్నది".

మరొకాయన... "యాంటీ ఇంకెంబెన్సీ ఉంటది. ఈ సారి మళ్ళ మా గవర్నమెంటస్తదన్న... దున్నేస్తా... ఎందుకంటే... ఈ మధ్య ప్రజలూ తెలివిమీరి పోయారు. ఏ గవర్నమెంటుకు రెండోసారి ఛాన్సు ఇవ్వటం లేదు... అందుకే ఈ సారి నా ఛాన్సు పక్కా..."

నాల్గో మాజీ... ఇవన్నీ గాలి మాటలాపి... భవిష్యత్తులో ఏం చేయాలో మాట్లాడండి...

మరో మాజీ... ఏదో ఒక సమస్యను తీసుకొని ప్రజల్లోకి వెళ్దామా? ర్యాలీలూ... ఆందోళనలూ చేద్దామా?...

ఒక మాజీ... ఎలక్షన్లు ఇంకా... చాల్రోజులున్నాయి ఖర్చు తడిసి మోపెడవుతుంది...

ఇంతలో ఒక 'రాజ'భక్తిపరాయినుడు తలదూరుస్తూ...

మేము ఇక్కడ పెద్ద పెద్ద ఆందోళనలు చేస్తున్నాము. ఈ మధ్య ఢిల్లీలు ర్యాలీలు తీసాం... ప్రత్యేక రైలు పెట్టి కార్యకర్తలకు ఢిల్లీ తీసుకెళ్లాం... కోటి రూపాయలకుపై ఖర్చయింది అది వేరే విషయమనుకోండి...

మరో మాజీ... అవునండి ఖర్చవుద్దండీ... అప్పుడు సంపాయించ లేదా... మళ్ళీ గవర్నమెంటొస్తే సంపాయించరా?

ఎహా ఆపండి... గోల... చిరాకుతో అన్నాడంట ఒక మాజీ...

చాల్లే యాద్గిరి... నీవు మంచి రైటరైతే... సోషిమో ఫాంటసీ కథ రాయి... ఎవరో ఒకరు సినిమా తీస్తే డబ్బులే డబ్బులు... ఈ బాధలు తప్పుతాయి కదా... అన్నాను".

యాద్గిరి నా మాటలకు నొచ్చుకున్నట్లు...

"సార్ మీ ఇలేకర్లందరు గంతే సార్... మేం చెప్పేటియ్ కతలంటరు... మీరు పేపర్ల రాసేటియి అన్నీ నిజాలేనా? నే సెప్పేది తప్పతే... నువ్వెట్ల సెప్తే, అట్ల ఇంట సార్... ఒట్టు సార్... నిజంగా మున్పు... మాజీ ప్రధాన మంత్రులు... వి:పి.సింగ్,. చంద్రశేఖర్. గుజ్రాల్, దేవెగౌడ కూడా అందరూ సాయంత్రం గిట్లనే కలుసుకుంటుండెనట సార్... ఆళ్ళను మాజీ ప్రధాన మంత్రుల క్లబ్ అనె అంటుండె. నేను అబద్ధం చెపితే... తెలుసుకో సార్... తప్పయితే నా చెవ్ కోసిస్త... అన్నాడు యాద్గిరి.

"సరేలే ఇప్పుడు అదంతా ఎందుకు కానీ మన చర్చ దారి తప్పుతోంది... అసలు విషయం చెప్పు..." అన్నాను.

గదేం లేదు సార్... మూడో ఫ్రంట్ పెడ్తామనేది... కొత్తది విషయం కాదు పాతదే... ములాయంసింగ్ ఓడిపోక ముందే చెప్పిందు సార్ సి.పి.ఎం. వాళ్లు మూడో ఫ్రంట్ పెడ్తారని ఎదురు చూసిందు. అవసరమైతే తనకూ చాన్సు ఉంటుందని... సెంద్రబాబు ఎన్.డి.ఎ. లకి ఎట్ల ఎల్లిండో... అట్ల వాపస్ అచ్చిందు... అట్ల చేస్త అనుకున్నడు... కాని సి.పి.ఎం. వాళ్లు అప్పట్లో మూడో ఫ్రంట్ ఎన్నికల కోసం కాదు సిద్ధాంతాల ఆధారంగా ఉంటుందంటూ తుస్ మన్నడు. చౌతాలా... కూడా అప్పుడే థర్డ్ ఫ్రంట్ పెడ్తం అని చెప్పిందు... ఇక్కడ చంద్రబాబు కూడా బిజెపితో తెగతెంపులు చేసుకొని ఎదురు చూస్తుండె... ఆఖరికి తిక్కబుట్టి సెంద్రబాబే రంగంలకి దిగిండన్నా... అప్పుడే రాష్ట్రపతి ఎన్నికలొచ్చె కూడా దగ్గరికచ్చినయి కదన్నా...

రాష్ట్రపతి ఎన్ని కలంటే... గుర్తొచ్చింది. పోయిన రాష్ట్రపతి ఎన్నికల ముందు కమ్యూనిస్టోల్లు ములాయం సింగ్ కలిసి "లోక్ మోర్చా" అన ఒకటి పెట్టింద్రు యాదుందా అన్నా" అన్నాడు... యాద్గిరి.

నేను ఖంగుతిన్నాను. తల తిరిగిపోయింది. యాద్గిరికి నాకంటే ఎక్కువే రాజకీయాలు తెలుసని రూఢి అయింది. ఇక నోరిప్పి... ముందు చాయ్ చెప్పు... తలకాయ నొప్పి పుడ్తున్నది.." అన్నాను.

"అరె తమ్మి దో చాయ్... తేరా... చాయ్ మస్తుగుండాలె... అల్లం... మసాల బాగా ఎయ్‌రా... సార్ తలకాయ నొస్తున్నదట..." అన్నాడు అరుస్తున్నట్లు యాద్గిరి. తిరిగి యాద్గిరి చెప్తున్నడు...

"అన్నా... లాస్ట్ పెసిడెంట్ ఎలచ్చన్లల్ల కలాంను వ్యతిరేకించటంతో ములాయం సింగ్‌కు కోపమొచ్చి లోక్ మోర్చా లేదు పో సి.పి.ఎం.కు కటీఫ్ చేప్పిందు. ఆయనకు ముస్లిం ఓట్లు ముఖ్యం కదా... కలాం పేరు చెప్తే సెంద్రబాబును కూడా బిజెపి... ఏం అన్లేదు. సచ్చినట్లు ఒప్పుకుంది. ఎందుకంటే వాళ్ళకూ ముస్లింల ఓట్లు గావాలె కద!...

ఇక అప్పుడు కాంగ్రెసోల్లూ ప్రతిపక్షంల ఉన్నరు. తమతో 'ఊదు గాలది పీర్లు లేవయి' అనుకొని 'సై' అన్నారు. కాని గిప్పుడు పరిస్థితి అటుది ఇటు, ఇటుది అటు అయింది... కాని ఒకటే మూర్పు... కాంగ్రెసోళ్ళు అప్పుడు కలాంకు 'సై' అంటె ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నోళ్ళు కూడా పాలక పక్షం వాళ్ళను సై అనాలె కదా... అనలె... బీజేపోళ్లు షెకావత్‌ను నిలబెట్టింద్రు... మూడోఫ్రంటోళ్ళు కలాం తిరిగి నిలబడుమని కోర్తిరి...

సెంద్రబాబు సిన్నోడు కాదన్నా, కాని కొద్దిగల తిర్లమర్ల అయింది. కలాంను పోయి బతిమిలాడి ఢిల్లీల మూడు రోజులు మకాం జేసిందు... అంత జేసినా... ఏం లాభం తప్పకుండ గెలిస్తేనే నిలబడత అన్నడు కలాం... మీ పేపరోళ్ళు ఆగుతారే... ఇదేం రాజకీయం అని రాస్తిరి. గెలుపు తప్పదంటే నిలబడ్త అంటే... కలాంనూ ఇడవలేదాయె... ఆయన నాకు ఇదంత గొడవ ఎందుకు... నెనసలే నిలబడ... అని సల్లగ జారుకున్నాడు.

కాని మూడోఫ్రంటు మల్ల పరేషాన్‌లబడ్డదాయె ఏదో రాష్ట్రపతి - రాష్ట్రపతి ఆట ఆడి టైం పాస్



చేస్త అనుకున్న సెంద్రబాబుకు మల్ల పరేషాన్‌బట్టుకున్నదాయె... రాష్ట్రపతి ఎలక్షన్ల కాంగ్రెస్‌కు బిజెపికీ దూరముంటాం అని చెప్పిన పురుచ్చుతలైవి జయలలిత పార్టీల్లో మల్ల ఓటేస్తిరి. ఈ సెంద్రబాబు తలదీసేసినంత పనాయె... పేపరోళ్ళకు ఏం జవాబు చెప్తరాయె. గంతెందుకు ఆళ్ల తెలుగుదేశం ఎమ్మెల్యే ఎస్.వి.సుబ్బారెడ్డి కూడ రాష్ట్రపతి ఓట్లల్ల పాల్గొన్నడు... రాష్ట్రపతి ఓట్లల్ల పాల్గొనమని సెంద్రబాబు చెప్పినా... థర్డ్ ఫ్రంట్ చెప్పిన ఓట్లల్ల పాల్గొన్నా ఎవర్నీ ఏం చేసేట్లు లేదన్నా...

అందుకే... ఆట... ఆట... ఇదొక... ఆట...బతుకాట... కాదు... కాదు రాజకీయాట...

ఓడుతమని తెలిసినా తప్పుదు ఈ ఆట...

సంకల్పం తోడుంటే ఎప్పటికైనా గెలుస్తావు నీవు ఈ రాజకీయ సయ్యాట... ఆట... ఆట...

అని పాడుకుంట పోతుంటే నీవు పిల్చినవ్ అన్నా..." అన్నాడు యాద్గిరి...

"అన్నా... అణు ఒప్పందం... గొడవేందన్నా?

మళ్లీ ఎలక్షన్లస్తయ్యా? రాష్ట్రంలో కూడా థర్డ్ ఫ్రంట్ పెడ్తరట ఏందన్నా? చిరంజీవి పార్టీ పెడ్తడటనా? అంటూ తిరిగి పొడిగించటంతో యాద్గిరికి అడ్డు తగిలి... యాద్గిరి... రేపు కలుద్దాం ఇంకా ఎలక్షన్లకు టైం ఉంది... రాష్ట్రంలో థర్డ్ ఫ్రంట్‌కు ఇంకా ఓ రూపు రాలేదు. ఇవన్నీ తరువాత మాట్లాడుదాం. పని ఉందంటూ... లేచాను.

యాద్గిరి మాటలకు బుర్ర హీటెక్కి ఏ పని కోసం అటొచ్చానో ఆలోచిస్తూ ముందుకు సాగాను.

# ఒక్క మగాడు

"ఎవరో... ఎవరో.... ఒక్క మగాడెవరో?
ఒక్కమగాడు... ఒక్క మగాడు....
ఎవరో చెప్పండి?
మీసం మెలేసి, తొడగొట్టిన వాడు
సై అంటే సై అన్నవాడెవడో చెప్పండి?"

"యాద్గిరీ" అన్న నా పిలుపుతో పాట పాడుకుంటూ తలవంచుకొని పోతున్న యాద్గిరి, అటూ ఇటూ చూసాడు. నేను కన్పించక పోయే సరికి ఒక నిమిషం పాటు నిలబడి, తిరిగి మళ్ళీ పిలుస్తారని ఎదురుచూస్తున్నట్లున్నాడు. ఇక ఎక్కువ సేపు ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక, కాస్త ముందుకు జరిగి చేయెత్తి "నేనే పిలుస్తున్నాను. అటు కాదు, ఇటు చూడు" అంటూ సైగా చేశాను. నా వైపు చూసిన యాద్గిరి. "అన్నా నమస్తే! చాల్దినాలాయే మనం గలిసి.. ఏడికి పోయినవ్? అందాజా, మనం గల్సి నెలయిందనుకుంట బొత్తిగ ఈద్-క- చాంద్ అయినవ్" అన్నాడు. "నేనెక్కడి పోయాను యద్గిరీ, ఆఫీసు వాళ్ళు సెలవే ఇవ్వట్లేదు" అన్నాను.

"ఔమల్ల ఇలేకర్లకు సెలవ్‌లేకదుంటయ్. అయినా గిప్పుడు సెలవేంది? రాష్ట్రంల రాజకీయం గరంగరం ఉంటే" అన్నాడు.

"సరే కాని యాద్గిరీ? ఏదో పాట పాడుకుంటూ పోతున్నావ్" అన్నాను

"ఏం పాటన్నా? నీకు దెల్వదా? నేను పాటలు, పేరెడిలు గడ్త కద, పద్యాలు పాడుకుంట కద" అన్నాడు యాద్గిరి.

"అదే ఆ పాటల గురించే 'ఒక్క మగాడు' అని పాడుతున్నట్లు వినబడ్డది" అన్నాను నేను.

"గదే ఏదో సిన్మలది పాటన్నా? ఒక్క మగాడు ఎవరు? ఈ రాజకీయాలల్ల అని పాడుతున్న.." అన్నాడు. నాకు అర్థం కాక "రాజకీయాల్లో ఒక్క మగాటంటే అర్థం కాలేదు సరిగ్గా చెప్పు" అన్నాను. "గదే అన్న సక్కటి ఒక్క మొగాడుంటే గాల్ల ఆటలు సాగయ్ అన్న! ఇంకా ఎన్నికలకు ఏడాదిన్నరా ఉన్నది. ఎన్నికలకు గిప్పుడే లొల్లి చేతున్నరు? గందుకే ఒక్కోక్కళ్ళకు ఒక్కో మొగాడుంటే గీళ్ళ పని అయితది. అనుకుంటన్న" అన్నాడు యాద్గిరి.

"అదే అర్థం కాలేదన్ననా? సరిగ్గా చెప్పి తగలడు. ఎప్పుడైన వార్తల్లో వ్రాసుకోడానికి పనికొస్తుందేమో" అన్నాను. విసుక్కుంటూ.

"గదే అన్నా! తెలుగుదేశంలో ఒక్క మగాడు చంద్రబాబు నాయుడు. కాని ఇప్పుడు మల్ల అన్న ఎన్‌టిఆర్ కొడుకు బాలకృష్ణ ను పార్టీలకు దీస్కరావాలని అందరు అంటన్లట. బాలకృష్ణ పార్టీల కస్తే పార్టీ మల్ల గెలుస్తదేమో కాని, చంద్రబాబు నాయుడు పని గుండు సున్నయితది. అందుకని ఆయనకు ఇష్టంలేదంట. అందుకే చంద్రబాబును కొట్టే 'ఒక్క మగాడు' బాలకృష్ణ" అన్నాడు.

నాకు కళ్ళు బైర్లు కమ్మి ఇంకా ఏం చెప్తాడో? అని యాద్గిరి వైపు చూశా

నావైపు చూడకుండానే యాద్గిరి చెప్పుకుంటూ పోతున్నాడు.



"తెలంగాణా రాష్ట్ర సమితి'ల గా చంద్రశేఖర్‌రావు గీ మధ్యల సల్లబడ్డడు. నరేంద్రను పార్టీల కెల్లి ఎల్లగొట్టినంక సాల్దినాలు యిలేకర్లతోటే మాట్లాడలేదు. తనకు ఎదురుండద్దని నరేంద్రను ఎల్ల గొట్టి కేసిఆర్ ఒక్క మగాడయ్యిండను కున్నడు. కాని, తెలంగాణ అచ్చినా, రాకున్నా తన పార్టీ తర్వాత ఒక్క మగాడు ఉండాలని కొడుకు రామారావును పార్టీ పనిల బెట్టిండట. రామారావు అమెరికాల కంప్యూటర్ పనిచేసుకుంటుండెనట. గాయన నౌకరిడిసి రాకముందు కేసిఆర్ మోనల్లుడు హరీష్ రావు నేనే ఒక్క మగాడు అనుకొని పార్టీల చక్రం తిప్పిండు. పాపం గిప్పుడు కొద్దిగ సల్లబడ్డడు." అంటూ నా వైపు చూశాడు యాద్గిరి.

నాకేం చెప్పాలో తోచలేదు. సరే ఇంకా ఏం చెప్తాడో ఇన్దామని "నిజమే నీవు చెప్పింది" అన్నాను. దాంతో తన విశ్లేషణను మరింత పొడిగిస్తూ "బీజేపీల వాజ్‌పేయి తరువాత నాదే నడుస్తది. నెంబర్‌వన్ మగాడిని నేనే అనుకున్నాడు లాల్ కృష్ణ అద్వానీ. కాని, మొన్న గుజరాత్‌ల ఎలక్షన్లల్ల నరేంద్రమోడీ మూడోసారి ముచ్చటగా గెలిసి నేనే ఒక్కమగాడిని అనుకుంటున్నాడు" అన్నాడు యాద్గిరి.

"కేంద్ర రాజకీయలెందుకు గాని మనరాష్ట్రం సంగతి చెప్పు" అన్నాను ఉత్సాహంగా. యాద్గిరి "అన్నా! నువ్వేం అనుకుంటున్నవో? నాకు తెలుసు. మన ముఖ్యమంత్రి డా॥వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇగ పీజెఆర్ పోయిండు గద ఎదిరిచ్చేటోడు ఎవళ్ళేరు 'నేనే ఒక్కమగాడు' అనుకుంటండు అని ఆలోచిత్తన్నవా? కాదు కాదు మన 'ముసలోడు' గదే 'ఓల్డ్ మేన్' సత్యనారాయణరావు కూడా సిఎంను కూడ లెక్క చెయకుంట మాట్లాడేటోన్నీ నేనే ఒక్కమగాడు అనుకుంటండు. కాంగ్రెస్‌ల ఇంకోడు ముధుయాష్కీ గదే నిజాంబాద్ ఎం.పి, తెలంగాణాకు సపోర్టుగా సిఎంకు ఖిలాఫ్ మాట్లాడి కూడ ఎఐసిసి సెక్రటరీ అయిన నేనే ఒక్క మగాడు అని అనుకుంటండు. ఆయన కాక ఇంకోడెవరో తెలుసా? మన గొనె ప్రకాశ్ రావు, గదె మన తెలంగాణ పొరగాళ్ళు కొట్టిండ్లు సూడు, గాయినే మనుకుంటండంటే మధుయాస్కీ, కాకా (వెంకటస్వామి) లాంటోల్లని ఎదిరిచ్చినోన్ని నేనే ఒక్కన్ని, ఒక్క మగాడిని అని సోచాయిస్తంటే గామధ్య, తెలంగాణా లోల్లేంది? నేన్లేనా? అని మధుయాస్కీకి వ్యతిరేకంగా మాట్లాడి నేనే ఒక్క మగాన్ని అనుకున్నాడు. ఉన్నట్లుండి చిరంజీవి పార్టీ పెడ్తే నెనెల్లి పోత అని గీ ఎం.పి. హరిరామ జోగయ్య గూడా ఒక్కమగాన్ని అని పి.సి.సి ప్రెసిడెంట్ లెక్క చెయ్యలేదు" అన్నాడు యాద్గిరి. "సరేలే ఇంత మందిని ఒక్క మగాడంటే ఎలా? మన రాష్ట్రంలో ఎవరంటే ప్రజలు అభిమాన పడ్తున్నారు? ఆయన పేరు చెప్పు" అన్నను.

"అన్నా! నువ్ గట్ల కొప్పడకే, నీకు తెల్వదా. మన రాష్ట్రంలనే కాదు గిప్పుదు డిల్లీదాకా ఒకటే పేరు మోగుతున్నదే. గాయిన ఎం పనంటే అది నిమిషంల అయితది. ఆయన పేరు చేప్తే గుండా గాళ్ళకు ఉచ్చపడ్తది. ఆయన పేరు చెప్తె పోలీసులు సలాంకోడ్తరు. ఆయన పేరు చెప్తె మంత్రులూ సరే నంటరు. గంతేగాదు గాయన పేరు చెప్తె గీ పెపరోళ్ళు, ఎడిటర్లకు గూడా నిద్ర బడ్తలేదు" అన్నాడు యాద్గిరి. "ఎహ్ సాగదీయికుండా ఆ ఒక్క మగాడెవరో? చెప్పు" అన్నాను. "గదే, అన్నా! మన రాష్ట్రంల గిప్పుడు ఒక్క మగడంటె జగన్. ఎమనుకుంటున్నవో జగనంటేనే హడల్" అన్నాడు.

'అమ్మో వీడి తెలివి అమోఘం' అని లోలోపల అనుకుంటూ మా మాటలెవరైనా వింటున్నారేమో అని అటు ఇటూ చూస్తూ "వస్తా! యాద్గిరీ పనుంది" అంటూ కదిలాను.

"గదేందన్నా " గప్పుడే పోతున్నవ్

"చాయ్‌దాగుదాం రా" అన్నాడు యాద్గిరి.

"చాయ్ వద్దులే వెళ్లాలి" అన్నాను, ముందుకు చకచకా నడుచుకుంటూ. "అన్నా! నాకు తెలుసన్న, జగన్ పేరు సెప్తేనే నువ్ గూడ భయపడుతున్నవ్? అన్నా! జగన్ అంటే భయమెందుకన్నా? ఆయన సానమంచోడటన్నా, అడిగినోళ్ళందరికి సాయం చేత్తడటన్నా, నిజమటన్నా..." అన్నాడు యాద్గిరి.

అయనా నేను ఆగలేదు. ఆ మాటలు గాలిలో కలిసిపోయాయి.

# తెలంగాణ 'సాక్షి'గా ఇది నిజం

"తెలంగాణా పిలుపు,
మెలమెల్లగా రేపెను వలపు,
అన్ని పార్టీల్లో వెట్టెను చుచ్చు,
కాదంటే జనం పెడతారు ఉచ్చు",

పాడుకుంటూ పోతున్న యాద్గిరికి. నా పిలుపు వినబడటంతో వెనక్కు తిరిగి చూసాడు. నేను కనబడకపోయే సరికి అలాగే ముందుకు సాగాడు. ఇక దాగుడు మూతలెందుకని చెట్టుచాటున ఉన్న నేను, రోడ్డు పైకి వచ్చి తిరిగి పిలిచా, వెనక్కి తిరిగి చూడగానే చేయి ఊపాను. ఇక నన్ను చూసిన యాద్గిరి నా వైపు చూసి, నవ్వుతూ"ఏందన్న ! నాతో మజాక్ చేస్తన్నవ్, అన్నాడు.

"ఏం లేదు యాద్గిరి నా గొంతు గుర్తు పడ్తావో లేదో అని పరీక్ష చేస్తున్నా"అన్నాను.

"గది సరే గానీ చాల్దినాలాయె, కన్పిస్తలేవ్, యాడికి పోయినవన్నా? ఈద్ కా చాంద్ అయినవ్ అన్నాడు. "నే నెక్కడకి పోయను యాద్గిరి, హైదరాబాద్ విడిచి పెట్టి పోయేటట్లు ఉందా?" అన్నాడు. "బాగున్నవా అన్న", అని యాద్గిరి అడగడంతో ఏం బాగు యాద్గిరి, ఏదో రోజులు నడుస్తున్నాయి" అన్నాను.

"నువ్వే గట్లంటే మా సంగతేమయితదన్నా? అన్నాడు యాద్గిరి,

"నీకేంది యాద్గిరి ఇష్టముంటే పనికి పోతావ్, లేకుంటే మంచిగ మునుగుతన్ని పడుకుంటావ్,"అన్నాను. "గదేందన్న గిపుడు ఆంధ్రప్రదేశ్ ల పేపరోల్లది హవా నడుస్తున్నదటకదన్నా", అన్నాను.

"ఏం హవానో ఏమో? నీకెవరు చెప్పారో కానీ, నిన్ను చూసి నవ్వాలో ఏడవాలో తెలియటంలేదు. హిందీలో ఒక సామెత ఉంది తెలుసా "హాథీ కే దాంత్ ఖానే కే ఏక్ రహతే హై, ఔర్ దిఖానేకే ఏక్ రహతే హై"అన్నాను.

"గదేందన్నా గట్ల మాట్లాడతవ్, ఇలేకరులు ఎప్పటికి ముఖ్యమంత్రి చుట్టూనే తిరుగుతుంటారు, మీకేం పరేషాన్లున్నాయి"అన్నాడు యాద్గిరి. "నీకేం తెలుసు యాద్గిరి, మా సమస్యలు, చెపితే ముక్కుమీద వేలేసుకుంటావ్" అన్నాను. "నావైపు నమ్మశక్యం కాకుండా చూడటంతో నేనే తిరిగి కొన్ని పేపర్లలో అపాయింట్ మెంట్‌లు కూడా ఉండవంటే నమ్ముతావా అంతే కాదు పీ.ఎఫ్. ఉండదు, అంతెందుకు కొన్ని పేపర్లల్లో సరిగ్గా జీతాలు ఇవ్వరని చెపితే నువ్వు నమ్ముతావా? అన్నాను యాద్గిరి మొహం వైపు చూస్తూ. "గదేందన్న అందరి మీద పేపర్లల్ల రాసేటోళ్ళకే జీతాలు యియ్యరంటే ఇసిత్రంగ ఉన్నదన్నా" అన్నాను యాద్గిరి. తిరిగి అతనే "అన్నా గిదంత పేపర్లల్ల రాయచ్చు గదన్నా",అన్నాడు అమాయకంగా యాద్గిరి.

"ఏంది యాద్గిరి మరీ అమాయకంగా అడుగుతావ్, ఇలాంటివి ఎవరు రాస్తారు. రాసినా ఎవరు ప్రింటు చేస్తారు" అన్నాను అతని వైపు చూస్తూ. "అన్నా నువ్ గట్ల అనకే కొత్త కొత్త పేపర్లు అచ్చినయి. బోలొడన్ని టీ.వి. ఛానళ్లు అచ్చినయి. ఒక్కోళ్ళకు 30వేలు, 40 వేలు జీతాలు



ఇస్తున్నరటకదన్నా", అన్నాడు యాద్గిరి అమాయకంగా.

"నువ్వు చెప్పిందాంట్లో నిజం లేకపోలేదు యాద్గిరి, కానీ అందరికి కాదు, కొన్ని కులాల వారికి, కొన్ని వర్గాలవారికి మాత్రమే

అవకాశాలుంటాయంటే నువ్ నమ్మవ్, యాద్గిరి"అన్నాను.

"గదేందన్న, ఇలేకర్లల్ల గూడ గిట్లుందా అన్నాడు. "నాతో నిజాలు చెప్పిస్తున్నావ్ యాద్గిరి, అసలు ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో తెలియదు. రాజకీయనాయకులలాగ, అయితే ఇప్పుడు కొంత మార్పు వచ్చిందిలే. రాసే వాడికి ఉద్యోగం దొరుకుతుంది. అందులో అనుమానం లేదు. సాక్షి వచ్చింతరువాత పోటీ పెరిగింది. జీతాలు పెరిగాయి" అన్నాను.

యాద్గిరి మనలో మనమాట కాని, "సాక్షి పేపరు సక్సెస్ కావాలని వై.ఎస్.జగన్ కంటే ఈనాడోల్లే ఎక్కువ కోరుకుంటున్నారు, తెలుసా యాద్గిరి? అన్నాను. "గదేందన్నా గట్లంటవ్, ఈనాడోళ్ళు ఎందుకు కోరుకుంటారు? నాకేం సమజ్‌గాలే" అన్నాను యాద్గిరి.

"ఈనాడోళ్ళంటే ఈనాడు మేనేజిమెంటు కాదు యాద్గిరి, ఈనాడులో పనిచేసే వాళ్ళందరు, ఇప్పటివరకు ఈనాడే ఎక్కువ జీతాలు ఇచ్చేది. అంటే దాని సర్కులేషన్ ప్రకారం ఎక్కువ జీతాలున్నాయనుకో. కాని ఇప్పుడు అంతకంటే ఎక్కువ జీతాలు ఇస్తున్నారు. నిజం నిష్ఠూరంగా ఉంటుంది యాద్గిరి" అన్నాను.

"ఇదంతా కాదు కాని యద్గిరి, నేనొకటి అడుగుతాను సూటిగా జవాబు చెప్పు యాద్గిరి, మొన్న కరీంనగర్ ఉప ఎన్నికల్లో ఎప్పుడు ఎయ్యనోన్ని ఈ సారి టి.ఆర్.ఎస్. కి ఓటేస్తా అన్నావు కదా, ఎందుకో నిజంగా చెప్పు", అన్నాను. "అన్నా కె.సి.ఆర్. ని చూసి ఓటేస్త అన్లేదన్నో, తెలంగాణ కోసం ఓటేస్తనని చెప్పినాన్న, తెలగాణా అచ్చినా, రాకున్నా, టి.ఆర్.ఎస్. పెట్టిందగ్గర్నుంచి అన్నిపార్టీలల్ల , ఆఫీసులల్ల, తెలంగాణ గురించి మాట్లాడుతున్నారు. ఎప్పుడన్న తెలంగాణ గురించి మాటగూడ మాట్లాడనోల్లు గిప్పుడు ఏదంటే గదే చేస్త అంటున్నారు. కాల్వలు, చెరువులు, లిఫ్టఇరిగేషన్లు ఒకటేందన్న, 50 ఏండ్లండ్ల ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు తప్ప, ఏ మన్న పెట్టిన్లా అన్నా, గిప్పుడు యూనివర్సిటీలే కాదు, మెడికల్ కాలేజీలు,ఐ.ఐ.టీ.లు ఏమంటే గదే. అన్నా, గంతెందుకన్నా, నేనే కాదు కరీంనగర్‌ల కె.సి.ఆర్.కి 2 లక్షల కంటే ఎక్కువ మెజారిటి అట్టిగనే రాలేదన్నా, తెలుగుదేశం, కాంగ్రెసోళ్ళ సపోర్ట్ చేసిన్లన్న"అన్నాడు యాద్గిరి.

"అదే యాద్గిరి నేను చెప్తున్నది, "సాక్షి పేపరు పెట్టిందగ్గరినుంచి ఒక్కో పేపరులో మూడు సార్లు జీతాలు పెంచారు. ఎప్పుడు ఎవరు రాజీనామా చేసి వెళ్ళి పోతారోనని మేనేజిమెంట్లు ఆలోచించే పరిస్థితి వచ్చింది. ఇంకా ఎన్నో ఛానళ్ళు వస్తున్నాయట. అవన్నీ ప్రారంభమైతే గానీ తెలుగు జర్నలిస్టులకు మంచి రోజులొచ్చిల్లే, దిస్ ఈజ్ గోల్డెన్ పీరియడ్ ఫర్ తెల్గు జర్నలిస్ట్ యిసయాలు చెప్పినవ్", అన్నాడు.

"అన్నా! ఛాయ్ దాగుదాం రా, ఇయ్యాల సాన యిసయాలు చెప్పినవ్" అన్నాడు. "ఛాయ్ వద్దు, ఏం వద్దు కాని, ఇంకోసారి విలేకర్లకేందని అనకు అంతే చాలు" అంటు అక్కడినించి కదిలాను నేను. "అన్నా, ఏం అనుకోకన్నా నాకు ఇన్ని విషయాలుదెల్వదన్నా" అంటున్నా, యాదగిరి మాటలను పట్టించుకోకుండా కదిలాను బరువెక్కిన గుండెతో.

# ఫ్రీ తాళిబొట్లు... ఫ్రీ పెళ్ళి... ఫ్రీ శోభనం....???

"ఎన్నికలొస్తేనే గుర్తొస్తారు.

పేదరికం పోగొడ్తామంటారు.

అడగనిదే అన్ని ఇస్తామంటారు.

వరాల వాన కురిపిస్తారు.

దుం.... దుం. .... డిగా.... దుం .....దుం....డిగా....డిగా....

పాడుకుంటూ వెల్తున్న 'యాద్గిరి' నాకంటబడటంతో

'యాద్గిరీ' అని పిలిచా...

నా పిలుపుతో వెనక్కు తిరిగి చూసిన యాద్గిరి. నన్ను చూసి, నమస్తే, అన్నా! బాగున్నవా? సాల పురసత్‌గా కూకున్నవ్" అన్నాడు పురుసత్ ఏడున్నది యాద్గిరీ, ఓ ఫ్రెండ్ వస్తానని చేప్తే ఎదురు చూస్తున్నా" అన్నాడు.

"జెమల్ల, పురసతేడుంటది ఇలెకర్లకు మల్ల ఎలచ్చన్లస్తున్నయ్ గద, ఇగ పనే పని" అన్నాడు యాద్గిరి.

"ఎలక్షన్లు ఇప్పుడే ఎక్కడ యాద్గిరీ, ఇంకా ఏన్నర్థం ఉంది" అన్నాడు.

"జెమల్ల నేన్గదే చెప్తన్న, అన్నా! గిపుడే మనకు ఎలచ్చన్లచ్చినట్లు గన్పిస్తలేదా? మీటింగుల మీద మీటింగులు, బెద్తన్లు, ఒరాల మీద ఒరాలు ఇస్తంద్రు కదా' అన్నాడు యాద్గిరి.

"ఎలక్షన్లంటే గుర్తొచ్చింది, ఇప్పుడేదో పాట పాడుతున్నట్లున్నావు..." అన్నాడు

గదే అన్నా! గీ మధ్య పోసాని కృష్ణమురళి రాజకీయాల మీద సిన్మదీసిండు గదా! నా దోస్త్ ఒకదున్నడన్నా గాని దోస్త్ ఇంకొసిన్మదీస్తడంట, గీ లీడర్ల మీద, రాజకీమయాల మీద, పాటలుగట్టితెమ్మ అన్నడట.... నీకు దెల్సెగదనె, నేను పేరడి పాటలు రాస్తగద, గదే సోచాయిస్తున్న ఎట్ల రాయాలె అని" అన్నాడు యాద్గిరీ.

'అదే అడుగుతున్నా? ఏం రాసావు ఒకసారి చెప్పు?" అన్నాను.

ఏం లేదన్న, ఒక పాత తెల్గుసిన్మ పాటకు పేరడిగ రాసిన దుం దుం డిగా డిగా, దుం దుం డిగా డిగా,

ఎన్నికలొస్తేనే గుర్తొస్తారు,

పేదరికం పొగొడ్తమంటారు.

అడగనిదే ఇస్తామంటారు

వరాలవాన కురిపిస్తారు.

దుం దుం డిగా డిగా, దుం దుం డిగా డిగా,

మహిళలకు పెద్ద పీటంటారు



అమ్మా! అక్కా! అంటారు,

చిన్నా, పెద్ద, ముసలి, ముతక....

తేడా లేకుండా, ముద్దు, ముచ్చట, చేస్తారు,

అక్కున చేర్చుకుంటారు,

కౌగిలించుకుంటారు,

నోట్లో అన్నం పెడ్తామంటారు, పిల్లల ముడ్డీ కడుగుతామంటారు. వంగి వంగి సలాము చేస్తారు కాళ్ళకూ దండం పెడ్తారు.

అరచేతితో స్వర్గం చూపిస్తారు. అవసరమైతే ప్రాణమిస్తామంటారు. ఆ ఓటొక్కటీ వేయమంటారు.. మళ్లీ అయిదేళ్ళూ అడ్రసు లేకుండా పోతారు.

దుం దుం డిగా డిగా, దుం దుం డిగా డిగా,

మన నాయకులూ... 'మహాత్ముని' వారసులూ.." నేను మధ్యలోనే అపివేస్తూ

"చాలా బాగా రాశావు కానీ, ఏమి చేయక పోతే ప్రభుత్వం ఏం చేయలేదంటారు, చేస్తానంటే, తప్పు పడ్తారు. ఇదేం పద్దతి? అని మన నాయకులకు వత్తాసుపలికాను నేను" అయినా యాద్గిరి ఏం చేప్తాడో విందామని?

"అన్నా! మల్ల నువ్ నన్ను గెల్కుతున్నావ్,

అళ్ళకు పెజల మీద పేమ కాదన్నా... అళ్ళకు కుర్సీ కావాలె, పదవి కావాలె, పదవితో వచ్చే పవరు కావాలె! 'గందుకే గిన్ని మాటలు చెబ్తున్నారు?"

"అదేంది యాద్గిరీ, వాళ్ళకు డబ్బుకు తక్కువ లేదు, కోట్ల ఆస్థిఉన్నా ప్రజలకు సేవ చేసి ఈ జీవితం సార్థకం చేసుకోవాలని రాజకీయాల్లో ఉన్నారు కానీ... వాళ్ళు హాయిగా, ఏ పని చేయకుండా జీవితం వెళ్ళబుచ్చొచ్చు" అన్నాను.

"అవునన్నా! నా చెవుల బీడి కన్పిస్తునదా?

సెంద్రబాబుకు ఎం.ఎల్.ఎ అయినప్పుడు రెండెకరాలుండెనట, గిపుడు రెండువేల కోట్ల కంటె ఎక్కువయ్యట, మన దేవేందర్‌గౌడ్, కల్లుదంద జేత్తుండెనట, గిప్పుడు రంగారెడ్డి జిల్లా 2వేల ఎకరాల భూమి ఉన్నదట పెద్ద పెద్ద ఫ్యాక్టరీలూ ఆయనయ్యేట.

మన పార్టీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, గంతకు ముందు ఆటోడ్రైవరట, గిప్పుడు, కోటీశ్వరుడట, రంగారెడ్డి జిల్లాల కోట్ల రూపాయల భూములన్నీ గాయనయ్యేనట, గంతెందుకు గీ రోజుల్ల ఇండిపెండెంట్‌గా ఎవలన్న ఎం.ఎల్.సి.గా గెలుత్తారా? ఒక్కడు ఎం.ఎల్.ఎకి కోటి రూపాలిచ్చి గెలిసిండంట, మీసం లేకున్నా మెలేసిండన్నా, తొడగొట్టి సవాల్ చేసిండు గాయన గెలుపును ఎవరూ ఆపుజెయ్యలే, కేసిఆర్‌కి చెక్కు పెట్టిండు. తెలంగాణా అనే గీ చంద్రశేఖర్ సంగతేంది? గంతకు ముందు కాంగ్రెస్ ఉండెనట, ఉద్యోగాలిప్పిస్త అని దుబాయ్ ఫంపెచ్చెటోడెట, సాన మందికి కుచ్చుటోపిపెట్టె సత్తెనారాయణ కాపాడింటట. మన ఎమ్మేల్యేలు కొందరు, అమెరిక పంపుత అని లచ్చలు తీస్కున్నరటగద, గందుకే నరెంద్రని పార్టీల కెల్లి ఎల్లగొట్టిండు గద కేసీఆర్, కొందరు ఎంఎల్ఎలలో పోలిసోల్లు అరెస్టు గూడ చేసింద్రు గద. ఇంకెందరో ఉన్నారట "దొరికితే దొంగ లేకుంటే దొర" గంతే, గంతెందుకు మన సి.ఎం. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి సెప్పలేదా? గాయన కొడుకు జగన్‌కు ఒక్క బిజిలీ కంపెనీల యాడాదిక 40 కోట్లు అస్తయటగా, ఒక్క కంపెనీ గురించే సెప్పిండు ఇంకెన్ని కంపెన్లున్నయోన్న? మల్ల గాయన సంగతి జెప్పలే ఇడుపుల పాలయి ఎస్టేట్ సంగతేంది, గీ మధ్య ఇస్టాట్ చేస్తున్న స్టీల్ ఫ్యాక్టరీ, సిమెంట్ ఫ్యాక్టరీల సంగతేంది? ఇయన్న కాక, 600కోట్లతోటి పేపర్ పెడ్తదంట, టీవి పెడ్తదంట? గీ పైసలన్నీ ఎక్కడియి? మరిగన్ని పైసలుంటే వైఎస్సార్ సి.ఎం. కాకముందల ఎందుకు పేపరు పెట్టలే?" అన్నాడు

Facebook Kondapuram

యాద్గిరి.

"అధికారంలో ఉన్నారు కదా, ప్రభుత్వపర్మిషన్లు దొరుకుతాయి అందుకే ఎన్నో ఏండ్లుగా అనావృష్టితో కెనుకబడిపోయిన రాయలసీమను అభివృద్ధి చేసి అక్కడి యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించి, ఫ్యాక్షన్ తగ్గించాలనే ఫ్యాక్టరీలు పెడ్తున్నారట" అన్నాను నేను.

"ఓ మల్ల గదిరైటేమో కాని పెజాసేవ పేరుమీద గీ లోల్లేంది? గయల్ల చంద్రబాబు ఫ్రీకరెంట్ ఇయ్యంలేం, అన్నాడు కరెంటు తీగల్లమీద బట్ట లారేయాల అన్నాడు, గిప్పుడు పవర్ పోంగనే నేనిస్త అన్నాడు,పించన్ వైఎస్సార్ 200లిస్తున్నడని 500 ఇస్త అంటుండు, వైఎస్సారేమో ఎన్టీఆర్ 2 రూ॥కిలో బియ్యం ఇస్కీం మల్ల షురూ జేస్తండు. బీసోళ్ళకు ఎకువ సీట్లిస్త అంటాడ్లు, ఒక్కళ్ళ మీద ఒక్కళ్లు పోటీ పడన్లు, ఆళ్ళకు 'పవర్' గావాలె గండ్ల ఏం మజా లేందే గియాన్ని ఇస్త ఓటేయ్యమంటున్లా?

ఇంకా ఏడాదిన్నర ఉంది ఎలచ్చన్లకు టైము,,, ఒక కోయిల ముందే కూసింది. అన్నట్లు ఒక్క కోయిల కాదు అన్ని కోయిలలూ ముందే కూస్తున్నాయి," ఒకడు తెలంగాణ అంటాడు. ఒకడు రంగుల టీవీ ఇస్త అంటాడు. ఇంకోడు, సైకిల్ ఇస్త అంటాడు. ఒక్కడు బర్రెనిస్త అంటాడు. ఇంకొక్కడు అవునిస్తా, అంటాడు. ఒకడు ఫ్రీగా పెళ్ళి చేస్త అంటే ఇంకొడు తాలిబొట్టు నిస్త అంటాడు, అన్నాడు యాద్గిరి. "యాద్గిరీ" మంచిదే కదా! మన నాయకులు పేదరికం పొవాలనే కదా ఇదంతా చేస్తామంటున్నారు. సంతోషించాలి మనవంతా,సంక్షేమం అభివృద్ధి మనకు రెండు కళ్ళ లాంటివి అన్నాను. "అన్నా! నువ్ బాగా సప్తావ్... బియ్యం ఇస్తం పెన్షన్ ఇస్తం, రాషన్ కార్డిస్తాం.. నౌకరిస్తాం, లేకుంటే .. నిరుద్యోగభృతి ఇస్తం.. ఫ్రీగ కరెంటిస్తాం, ఫ్రీగ పెండ్లి చేస్తాం అంటున్నారు. గీ జనం గూడా ఫ్రీగ ఇస్తే ఫినాయిల్ తాగుతాం అంటారు గొంచెం కూడ ఆలోచిస్తలేరు. కొన్రోజులైతే ఫ్రీగా పెండ్లితో పాటు శోభనం కూడా ఆళ్ళే చేయిత్తాం అంటారు. ఆఖరికి పొరగాండ్లను కూడా కష్టం లేకుండా కనిపెడ్తమంటారు. "అయినా జనంకి తెలివిరాదన్నా" మొద్దులు, సుద్దమొద్దులు ఏం జెప్పాలన్నా ఈల్లకు దిమాక్ లేదు, అన్నాడు యాద్గిరి.

" యాద్గిరీ, మన ప్రజలు చాలా తెలివిగలవాళ్లు, ఎప్పుడు ఎవరికి ఒటెయ్యాలో, ఎవర్ని దించెయ్యాలో తెల్సు, నువ్వేం దిగులు పడకు, వాళ్ళకు మైండ్ లేదనకు గత ఎన్నికల ముందు సెంద్రబాబు ప్రజల మైండ్ సెట్‌లో మార్పు రావాలని పదే పదే చేప్పెవాడు, ఆఖరికి ఆయన మైండ్ సెట్ మార్చారు. ఫ్రీ కరెంట్ ససేమిరా అన్నతడే ఇప్పుడు సరే అంటున్నాడు.

తెల్సిందిగ మన జనం తడాఖా ఎందో?" అన్నాడు

"గదే అన్నా గీ ఎలచ్చన్లల్ల మన జెనం ఎవరికి కర్రుకాల్చి వాతపెడ్తారో తెలుస్తలేదన్నా' అన్నాడు యాద్గిరి.

"తొందరెందుక ఇంకా టైముందిగా, ప్రజలూ మారారు, సమాజమూ మారింది. మనమూ మారాలి. తప్పదు" అన్నాను.

"అన్నా! సమాజం అంటే గుర్తొచ్చింది. మన మెగాస్టార్ చిరంజీవి పార్టీ పెడ్తడు గదా? పార్టీలల్లో గిప్పుడు సమాజ సేవ చేస్తరట" అన్నాడు. సరే నాకు టైమైంది. మళ్లీ కలిసినపుడు మాట్లాడదాం "యాద్గిరీ" అన్నాను.

అన్నా చాయ్ దాగుదాం చాల్దినాలాయె అన్నాడు యాద్గిరీ.

"చాయ్ దేముంది యాద్గిరీ, రోజూ పది చాయ్‌లైనా తాగుతాం."

వెళ్లొస్తా: అంటూ బైబై చెప్పాను. యాద్గిరికి.